జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 95 | హైదరాబాద్, జూన్ 19 సోమవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# ఘనంగా మంచినీళ్ల పండుగ

## వందశాతం ఇంటింటికీ మంచినీరు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ: శ్రీనివాస్ గౌడ్

## దేశంలో సస్యశ్యామలంగా ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ : మంత్రి గంగుల కమలాకర్




మహబూబ్‌నగర్ : 80 శాతం రక్షిత మంచినీటిని సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డా. వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 2 నుంచి 22 వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్న విషయం విధితమే. మహబూబ్‌నగర్ జిల్లా మహబూబ్ నగర్ గ్రామీణ మండలం మన్యం కొండలో మిషన్ భగీరథ ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద నిర్వహించిన మంచినీళ్ల పండుగ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో తాగునీటి కోసం మహిళ కిలో మీటర్ల దూరం నడిచి బిందె మీద బిందె పెట్టుకొని తెచ్చుకున్న పరిస్థితులు ఉండేవని, అప్పుడు నీటిని ఏ విధంగా నీటిని వినియోగించు కున్నామో ఇప్పుడు అదే విధంగా వినియోగించు కోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సాధించిన అభివృద్ధికి గుర్తుగా తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలను చేసుకుంటున్నామని, ముఖ్యంగా ఎన్నో వ్యయప్రయాస లకు ఓర్చి ఇంటింటికి తాగునీరు అందించే మిషన్ భగీరథ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు ప్రవేశపెట్టారని, ఇది ఏ రాష్ట్రంలో లేదని, ఇది దేశం యావత్తు ప్రశంసిస్తున్న పథకం అని అన్నారు. అన్ని నీటి శుద్ధి కేంద్రాల వద్ద రాష్ట్ర వ్యాప్తంగా మంచినీళ్ల పండుగ నిర్వహించడం జరుగుతున్నదని, ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులకు, ప్రజల మిషన్ భగీరథ మంచినీటిని ఇంటింటికి ఇవ్వడానికి పడుతున్న శ్రమను, ఖర్చును, పద్దతులపై అవగాహన కల్పించాలని కోరారు. మిషన్ భగీరథ తాగునీరు మినరల్ వాటర్ కన్నా గొప్పదని, ఎన్నో మినరల్స్ ఈ నీటిలో ఉన్నాయని, కృత్రిమంగా దేవుడిచ్చిన వరప్రసాదంగా వచ్చిన ఈ నీరు ఎంతో శ్రేష్టమని, ప్రతి ఒక్కరు మిషన్ భగీరథ తాగునీటిని వాడాలని కోరారు.

(మిగతా 2లో..)

# డబుల్ ఇంజిన్ సర్కార్ కాదు..

# బుల్డోజర్ సర్కార్..

## కేంద్రంపై సీపీఎం నేత బృందా కారత్ ఫైర్



మహబూబాబాద్ జూన్ 18: దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ కేవలం పెట్టుబడిదారులకు అనుకూలంగా పాలన కొనసాగిస్తున్నదని సీపీఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్ మండి పడ్డారు. మహబూబాబాద్‌లో తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బస్సు జాతను ఆదివారం ఆమె ముఖ్య అతిథిగా ప్రారంభిచారు. ఈ సందర్భంగా జరిగిన సభలో బృందా కారత్ మాట్లాడుతూ.. మోదీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి నిరుపేదల సంక్షేమ కోసం ఏ ఒక్క పథకాన్ని అమలు చేయలేదన్నారు. మోదీ ప్రభుత్వం కేంద్రంలోను, రాష్ట్రంలోను ఒకే పార్టీ అధికారంలో ఉండాలనే డబుల్ ఇంజిన్ సర్కార్ అంటుందని బృందా కారత్ చెప్పారు. కానీ యూపీ, మధ్యప్రదేశ్‌లో ఆ పార్టీయే కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలో ఉందని అక్కడా కూడా అభివృద్ధి జరుగ లేదన్నారు. పేద ప్రజల ఇండ్లపై బుల్ డోజర్లను ఎక్కించడం సరికాదన్నారు. ప్రజలకు మాయ మాటలు చెప్పి మోసం చేసే విధంగా బీజేపీ పని చేస్తోందన్నారు. దేశంలో అనేక మంది ఇండ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని బృందా కారత్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద నిరు పేదలకు వెంటనే ఇండ్లు కట్టించేలా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. బీజేపీ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దేశంలో అమృత కాలం నడుస్తుందని ప్రధాని మోదీ అనడం సరి కాదని, పేద ప్రజలకు అమృత కాలం అంటే ఏమిటో వివరించి చెప్పాలన్నారు. కార్పొరేట్, పెట్టుబడి దారులకు అండగా ఉండి సామాన్యులను మరింత బలహీనులుగా చేసి దోచుకోవడం సరి కాదని బృందా కారత్ పేర్కొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో నిరక్షరాస్యులకు ఓటేయకండి..

## రాజస్థానీలకు కేజ్రీవాల్ పిలుపు



ఢిల్లీ: ప్రస్తుతంలో కేంద్ర ప్రభుత్వాన్ని నిరక్షరాస్యులు నడుపుతున్నారని ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పేర్కొన్నారు. వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫేక్ డిగ్రీలతో వచ్చే వారిని ఎన్నుకోవద్దని పరోక్షంగా ప్రధాని నరేంద్రమోదీపై విమర్శలు గుప్పించారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న రాజస్థాన్‌లోని శ్రీగగా నగర్ జిల్లాలో జరిగిన సభలో మాట్లాడుతూ తాను పిల్లాడిగా ఉన్నప్పుడు భారత్ 20 ఏండ్లలో అభివృద్ధి చెందిన దేశంగా ఎదుగుతుందని రాజకీయ నేతలు చెబుతుంటే విన్నానన్నారు. కానీ తర్వాత ప్రధాని నరేంద్రమోదీ.. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశం భారత్ అవుతుందని చెప్పడమూ విన్నానని చెప్పారు. మీ మాటలు మేం ఎలా విశ్వసించాలి. వారు (కేంద్రం) అబద్దాలే చెబుతారు. వారికేం తెలియదు. ఈనాడు కేంద్రంలో నిరక్షరాస్యులు పాలన సాగిస్తున్నారు అని కేజ్రీవాల్ తెలిపారు. ఒకవేళ కేంద్రంలో పాలన సాగిస్తున్నవారు అక్షరాస్యులైతే నోట్ల రద్దు, వివాదాస్పద వ్యవసాయ చట్టాలు తీసుకు రారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అక్షరాస్యులకు ఓటేయండి. ఫేక్ డిగ్రీలతో వస్తున్న నిరక్షరాస్యులకు ఓటేయకండి అని పిలుపునిచ్చారు కేజ్రీవాల్. తాను అక్షరాస్యుడినని, ఇంజినీర్‌ని, ఐఆర్ఎస్ ఆఫీసర్‌గా పని చేసినందు- వల్లే కేంద్రంలో అధికారంలో బీజేపీ భయపడుతున్నట్లుందని కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. వచ్చే పదేండ్లలోనే ప్రపంచంలోనే అగ్రదేశంగా భారత్‌ను నిలిపేందుకు తన వద్ద ప్రణాళికలు ఉన్నాయని చెప్పారు. బీజేపీ, కాంగ్రెస్ పాలనతో రాజస్థాన్, దేశం పూర్తిగా లూటీ అయ్యాయని అన్నారు.

# తెలంగాణకు కాంగ్రెస్ ఏం ఒరగబొట్టిందో రేవంత్ చెప్పాలి : కడియం



హైదరాబాద్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఉత్తరకుమారుడి వంటివాడని.. ఉత్తమాటలే తప్పా చేసిందేమీ ఉండని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సెటైర్లు వేశారు. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌లోని శివునిపల్లి గ్రామంలో గిరిజన దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కేసీఆర్‌కు కృతజ్ఞత సభకు ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, గిరిజనులు పాలాభిషేకం చేశారు. అనంతరం కడియం శ్రీహరి మాట్లాడుతూ గత తొమ్మిదేళ్లుగా తెలంగాణకు ఏం ఒరగబెట్టావో బండి సంజయ్ చెప్పాలని డిమాండ్ చేశారు. విభజనచట్టంలోని హామీలను నెరవేర్చలేని దద్దమ్మలని, గిరిజన విశ్వవిద్యాలయానికి అనుమతులు వచ్చినా ఇంత వరకు ఏర్పాటు చేయడానికి మనసురావడం లేదన్నారు. అధికార యావతో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గు చేటని కడియం శ్రీహరి దుయ్యబట్టారు. కేంద్రంలో ఉన్న బీజేపీ, అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కూడా తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలను అమలు చేయలేని సన్నాసులని పేర్కొన్నారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక, అసత్య ప్రచారాలతో విమర్శిస్తున్నారని కడియం అన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అధికారంలో ఉన్న కాంగ్రెస్ తెలంగాణకు ఏం ఒరగబెట్టిందో రేవంత్ రెడ్డి చెప్పాలని కడియం డిమాండ్ చేశారు.

# పీఎస్‌యూల్లో 2 లక్షల ఉద్యోగాల కోత..

## కేంద్రంపై రాహుల్ గాంధీ ధ్వజం



ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ (పీఎస్‌యూ)ల్లో ఉద్యోగం సంపాదించాలని ప్రతి యువకుడు కలలు కనేవాడని, కానీ తమకు అశ్రితులుగా ఉన్న కొద్ది మంది పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం లక్షల మంది యువత ఆశలు అణచేస్తున్నదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఇప్పటివరకు ప్రభుత్వ రంగ సంస్థల్లో (పీఎస్‌యూ) రెండు లక్షల మందికి పైగా ఉద్యోగాలు తగ్గిపోయాయని ఆదివారం ట్వీట్ చేశారు. 'పీఎస్‌యూలను దేశానికి గర్వకారణం అనియువత భావించే వారు. ప్రతి యువకుడు వాటిల్లో ఉద్యోగం పొందాలని కల కనే వాడు. కానీ ఈనాడు యువతకు ఉద్యోగాల కల్పన ప్రభుత్వ ప్రాధాన్యాలు కాదు' అని ట్విట్టర్ వేదికగా ధ్వజమెత్తారు రాహుల్ గాంధీ.



## మణిపూర్ మండుతుంటే నోరు మెదపని మోదీ : మల్లికార్జున్ ఖర్గే

న్యూఢిల్లీ : సరిహద్దు రాష్ట్రం మణిపూర్ అల్లర్లతో మండిపోతుంటే ప్రధాని నరేంద్ర మోదీ తన మన్ కీ బాత్‌లో మణిపూర్ ప్రస్తావన తీసుకురావడం లేదని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే మండిపడ్డారు. మణిపూర్ ఘర్షణలతో అనిశ్చితి, కల్లోల వాతావరణం నెలకొంటే మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం సరిహద్దు రాష్ట్రాన్ని అలక్ష్యం చేస్తోందని ఆరోపించారు.

(మిగతా 2లో..)

# తెలంగాణలో నేటి నుంచి అందుబాటులోకి 'టి-9' టికెట్.. రూ. 100 చెల్లిస్తే చాలు ..




హైదరాబాద్: సంస్థలను లాభాల బాట పట్టించడమే లక్ష్యంగా తెలంగాణ ఆర్టీసీ కీలక నిర్ణయాలతో దూసుకుపోతోంది. ముఖ్యంగా సజ్జనార్ ఆర్టీసీ ఎండీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత వినూత్న నిర్ణయాలు తీసుకుంటున్నారు. సిటీ బస్సులు మొదలు, జిల్లాల వరకు బస్సుల్లో రకరకాల ఆఫర్లను అందిస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా 'టి-9'పేరుతో ప్రత్యేక టికెట్‌ను ప్రవేశపెట్టారు. ఆదివారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఈ టికెట్ అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో ఇంతకీ ఈ టికెట్‌తో కలిగే ప్రయోజనాలు ఏంటి.? ధర ఎంత.? లాంటి పూర్తి వివరాలను తెలుపుతూ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ట్వీట్ చేశారు. ఆర్టీసీ బస్సులో కండక్టర్ ఇచ్చిన టీ9 టికెట్‌కు సంబంధించిన ఫొటోను షేర్ చేసిన సజ్జనర్.. 'పల్లె వెలుగు బస్సుల్లో అధికంగా ప్రయాణించే మహిళలు, వృద్దుల కోసం తెలంగాణ ఆర్టీసీ కొత్తగా 'టి-9 టికెట్'ను ప్రవేశపెట్టింది. ఈ రోజు నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఈ టికెట్ అందుబాటులోకి వచ్చింది. రూ. 100 చెల్లిస్తే 60 కిలోమీటర్ల పరిధిలో రానుపోనూ ప్రయాణించే వెసులుబాటు ఉంటుంది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ టికెట్ వర్తిస్తుంది. టి-9 టికెట్ తో ఒక్కొక్కరికి రూ. 20 నుంచి రూ. 40 వరకు ఆదా అవుతుంది. మహిళలు, వృద్దుల ఆర్థిక భారం తగ్గించేందుకు తీసుకువచ్చిన ఈ టికెట్‌ను ఆదరించాలని సంస్థ కోరుతోంది' అని ట్వీట్ చేశారు.



# మన కోర్టులలో మనువాదం!

ఈ దేశపు న్యాయస్థానాలను నడిపించే చోదక శక్తి తానే అని చాటింపు వేస్తున్నట్టుగా రాజస్థాన్ హైకోర్టు ఆవరణలో మనువు విగ్రహం నేటికీ ఉన్నది. సమాజంలోని మెజారిటీ వర్గాలను, స్త్రీలను బానిసలుగా భావించిన మనువుకు ఆధునిక వ్యవస్థలో స్థానం లేదని.. ఆ విగ్రహాన్ని తొలగించాలంటూ బహుజన వర్గాల వారు, ప్రజాస్వామిక వాదులు, మహిళా సంఘాలూ ఉద్యమాలు చేసినా పాలకులు పట్టించుకోవడం లేదు. మనువు విగ్రహం బయట తిష్ట వేసుకోవడంతో పాటు.. మను భావజాలం న్యాయస్థానాలలోనూ నిండుకొని ఉన్నదని నేటికి ఎన్నో మార్లు నిరూపితమైంది. తాజాగా ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ముఖ్య న్యాయ స్థానమైన అలహాబాద్ హైకోర్టు సైతం మనుస్మృతిని నిలబెట్టే దిశలో ఒక ఉత్తర్వును విడుదల చేసింది. పెళ్లి పేరుతో మోసగించి, మానభంగం చేసిన ఒక వ్యక్తిపై బాధిత మహిళ ఫిర్యాదు చేయగా..పోలీసులు అతన్ని అరెస్టు చేశారు. సదరు కేసు హైకోర్టుకు చేరగా...అమ్మాయి 'మాంగలిక్' (మంగళ (కుజ) దోషం ఉన్నది) కాబట్టి..పెళ్లి చేసుకోవడం కుదరదంటూ ఆ నిందితుడు ఉల్టా దబాయించాడు. ఆ నిందితుడి వాదనలను పరిగణనలోకి తీసుకున్న అలహాబాద్ హైకోర్టు...నిందితుడు, బాధితురాలి జాతకాలను అలహాబాద్ జ్యోతిష్య విద్యాలయం ప్రొఫెసర్‌కు పంపించాలని జ్యోతిష్య ప్రొఫెసర్ తేల్చిన విషయాల ఆధారంగా నిర్ణయం వెలువరిస్తామని ఉత్తర్వులు జారీచేసింది. మే 23న ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. బాధితురాలిని లైంగికంగా లోబరుచుకున్నప్పుడు అడ్డురాని కుజదోషము పెళ్లి ప్రస్తావన వచ్చినప్పుడు మాత్రం ఎలా అడ్డు వచ్చిందనే కనీస ప్రశ్న గౌరవ న్యాయమూర్తులకు తోచలేదు!అలహాబాద్ హైకోర్టు ఉత్తర్వుల వార్త పేపర్లలో ప్రముఖంగా రావడంతో.. సామాన్య ప్రజలతో పాటు న్యాయ నిపుణులూ విస్తుపోయారు. జాతకాల ఆధారంగా న్యాయస్థానాలు నిర్ణయం తీసుకోవడమేమిటని సందేహం వెలిబుచ్చారు. చివరికి సుమోటోగా రంగ ప్రవేశం చేసిన సుప్రీంకోర్టు వెకేషన్ బెంచ్.. సదరు హైకోర్టు ఉత్తర్వులను రద్దు చేస్తూ.. జాతకాలతో సంబంధం లేకుండా హైకోర్టు నిర్ణయం తీసుకోవాలంటూ జూన్ 3న ఆదేశాలిచ్చింది. గమ్మత్తైన విషయం ఏమిటంటే.. సుప్రీంకోర్టు ముందు హాజరైన బాధితురాలి లాయర్ సైతం.. జ్యోతిష్య ప్రొఫెసరు తేల్చిన దానికి తామూ కట్టుబడి ఉంటామని.. సదరు ఉత్తర్వుల పట్ల తమకు అభ్యంతరమేదీ లేదనీ తెలిపారు. అమ్మాయి ఒకవేళ 'మాంగలిక్'గా తేలిన పక్షంలో.. వివాహం జరిగే అవకాశమే లేదని ఆయన సైతం వాదించేవాడు. అలహాబాద్ హైకోర్టు ఉత్తర్వులో ఎలాంటి అసమంజసత్వం లేదని.. ఇరువైపుల వారూ అందుకు సమ్మతించారని సదరు లాయర్ సుప్రీంకోర్టుకు తెలిపారు. జ్యోతిష్యం కూడా సైన్స్‌లో ఒక భాగమే.. నేడు యూనివర్సిటీలు సైతం జ్యోతిష్యంలో డిగ్రీల ప్రధానం చేస్తున్నవి అనే విలువైన అంశాన్ని (?) సైతం ఆ లాయరు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకువచ్చారు. సుప్రీంకోర్టు వారు కూడా "ఆ అంశం లోకి మేము వెళ్లడం లేదు, జ్యోతిష్యమూ సైన్సేనని మేమూ ఒప్పుకుంటాము. అయితే, సదరు ఉత్తర్వులు మాత్రం అసంబద్ధమైనవి" అంటూ తీర్పునిచ్చారు.మన న్యాయస్థానాల నుండి వెలువడే తీర్పులలో మనువు ముద్ర ఎన్నో మార్లు నిరూపితమైంది. 40 సంవత్సరాల క్రితం సంచలనం సృష్టించిన భన్వారీదేవి సామూహిక మానభంగం కేసు తీర్పులో సైతం గౌరవ న్యాయమూర్తులు మనువు మార్గానే నడిచారు. దళితురాలైన భన్వారీదేవి.. రాజస్థాన్ ప్రభుత్వం నిర్వహిస్తున్న మహిళా అభివృద్ధి కార్యక్రమంలో సాథిన్‌గా పనిచేసేది. ఆమె విధులు నిర్వహిస్తున్న భటేరీ గ్రామంలో ఒక తొమ్మిది నెలల పసికందుకు పెళ్లి చేయాలని ఊరిపెద్దలు ప్రయత్నించినపుడు.. ఆ దారుణానికి మౌనసాక్షిగా నిలబడలేని భన్వారీదేవి, పోలీసులకు ఫిర్యాదు చేసి ఆ పెళ్ళిని అడ్డుకున్నది. తమ దురహంకారంపై దెబ్బ పడటంతో.. గ్రామ పెద్దలు సహించలేకపోయారు. అందులోనూ ఒక దళితురాలు తమని ఎదిరించడాన్ని పెద్దకులపు గుజ్జర్లు జీర్ణించుకోలేకపోయారు. మన దేశంలో నిమ్నవర్గాల స్త్రీలపై ప్రతీకారం తీర్చుకోవడానికి ఉన్నది ఒకటే తోవ. దాని ప్రకారమే వారు 22 సెప్టెంబర్ 1992న ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. 1995 నవంబర్ 15 జైపూర్ జిల్లా సెషన్స్ జడ్జి తీర్పునిస్తూ.. భన్వారీదేవిపై మానభంగమే జరగలేదని తేల్చేశారు. గౌరవనీయ న్యాయమూర్తి అందుకు గమ్మత్తైన కారణాలు చూపారు. తమ కుల పవిత్రతకు ప్రాధాన్యతనిచ్చే పెద్దకులపు వ్యక్తులు దళితురాలిపై అత్యాచారం చేయలేరని ఆయన తేల్చేశాడు. వైద్యపరీక్షలో నిందితుల వీర్య అవశేషాలు బాధితురాలి శరీరంపై లభించినా.. న్యాయమూర్తి ఆ సాక్ష్యానికి విలువ లేదన్నాడు. ఒక వ్యక్తి తన మేనల్లుడి సమక్షంలో సామూహిక అత్యాచారంలో పాల్గొనలేడు. గ్రామ పెద్ద మానభంగం చేయలేడు. వేరువేరు కులాలకు చెందినవారు సామూహిక మానభంగంలో కలిసి పాల్గొనలేరు.. అనే కారణాలను సైతం న్యాయమూర్తి జోడించాడు. రాష్ట్రంలో బిజెపి ఎమ్మెల్యే కన్నయ్యలాల్ మీనా, రాష్ట్ర రాజధాని జైపూర్‌లో నిందితుల విడుదలను స్వాగతిస్తూ పెద్ద ర్యాలీ నిర్వహించాడు. బిజెపి మహిళా విభాగం సైతం భన్వారీదేవినే నిందిస్తూ ప్రచారం చేపట్టింది. మహిళా సంఘాలు దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టడంతో.. తప్పనిసరి పరిస్థితులలో.. రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు అప్పీలు చేసింది. సదరు అప్పీలు నేటికీ రాజస్థాన్ హైకోర్టు విచారణలో వున్నది. బాధితురాలు భన్వారీదేవికి న్యాయం ఇంకా అందని ద్రాక్షగానే మిగిలి ఉన్నది.మన న్యాయాధిపతుల్లో కొందరికి మనుస్మృతి పట్ల విపరీతమైన గౌరవం ఉందన్న సంగతి బహిర్గతమే. నేడు ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా వ్యవహరిస్తున్న అబ్దుల్ నజీర్.. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్నప్పుడు.. మనువు, కౌటిల్యుడి బోధనలను నేటి భారత న్యాయ వ్యవస్థ అనుసరించాలని, పాశ్చాత్య దేశాల నుండి స్వీకరించిన న్యాయ వ్యవస్థ మనకు పనికిరాదని ఉద్బోధించారు. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి శ్రీమతి ప్రతిభా సింగ్.. గత సంవత్సరం ఆగస్టులో ఢిల్లీలో జరిగిన ఫిక్కీ సమావేశంలో ప్రసంగిస్తూ.. మనుస్మృతితో సహా భారతీయ స్మృతులన్నీ మహిళలకు గొప్ప గౌరవాన్ని ఆపాదించాయంటూ పొగిడేశారు. 'స్త్రీలు ఎదుర్కొంటున్న అవాంతరాలు' అనే అంశంపై ప్రసంగించిన ఆమె.. భారతదేశంలోని స్త్రీలు మిగతా దేశాల స్త్రీల కంటే అదృష్టవంతులని, మనువు స్త్రీలకు ఉన్నత స్థానాన్ని ఇచ్చాడని పేర్కొన్నారు. 'న స్త్రీ స్వాతంత్ర్యమర్హతి' అని ఘోషించిన మనువు పట్ల ఆమె మనోగతమది. భారత రాజ్యాంగం ప్రవచించిన సమానత్వ స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్న గ్రంథాలను గౌరవ న్యాయమూర్తి పొగడడం పట్ల మహిళా సంఘాలు ఆందోళన వ్యక్తపరిచాయి. మొన్నటి సుప్రీంకోర్టు నిర్ణయం తర్వాత నెలకొన్న పరిస్థితి ఏమిటంటే.. 'కుజ దోష ప్రమాదం' తాత్కాలికంగా వెనక్కు నెట్టి వేయబడినా.. 'జ్యోతిష్య శాస్త్ర ప్రమాదం' మాత్రం ఇంకా పొంచి ఉన్నది. ప్రజల్లో హేతుబద్ధ ఆలోచనా ధోరణిని పెంపొందించే దిశలో ప్రభుత్వ యంత్రాంగం కృషి చేయాలని నిర్దేశిస్తున్న రాజ్యాంగం లోని ఆర్టికల్ 51ఏ పై నీలి నీడలు ఆవరించి ఉన్నాయి. సామాజిక ప్రగతికి ఆటంకంగా నిలిచిన మనువాదం అంతరించాలని..రాజ్యాంగం దృఢతరం కావాలని.. ఆకాంక్షించే వారందరికీ ఆందోళన కలిగించే అంశాలివి.

**ఆర్. రాజేశమ్**

## బాపట్లలో పార్స్ ఆధ్వర్యంలో...

# ఏడు కులాల నాయకులతో సమావేశం








బాపట్ల (ప్రజాపాలన ప్రతినిధి):బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా ఏర్పాటైన పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి బాపట్లలో ఏడు కులాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసింది. స్థానిక పద్మశాలి సేవా సంఘం యాదవపాలెం నందు పార్స్ రాష్ట్ర క్రీడల విభాగం అధ్యక్షులు డాక్టర్ కాగిత వరప్రసాద్ అధ్యక్షతన ప్రధానంగా ఏడు రకాల కుల నాయకులతో జరిగిన సమావేశంలో బీసీ నాయకుడు, ప్రజా సేవకుడు, యువ నాయకుడు ఉప్పాల మురళి గౌడ్ ని బాపట్ల పార్లమెంటు పార్స్ అధ్యక్షులుగా ప్రకటించి,నియామక పత్రాన్ని తిరుపతి పార్స్ బాధ్యులు, నేషనల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రెసిడెంట్ ఆల్మన్ రాజు ,పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్య రావు,అధికార ప్రతినిధి నమ్మి అప్పారావు చేతుల మీదుగా ఉప్పాల మురళి గౌడ్ కి నియామక పత్రాన్ని అందజేశారు.పార్స్ సమావేశంలో ముందుగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి ,జై అంబేద్కర్ జై పూలే, జై సావిత్రిబాయి పూలే నినాదాలతో వారిని ఘనంగా స్మరించుకున్నారు.ప్రధానంగా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి సంతకాల సేకరణ బ్రోచర్లను ఉప్పాల మురళి గౌడ్ పేరుతో ఉన్న కరపత్రమును నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటిక శివ భాగ్యరావు ఆవిష్కరించి ,బీసీ సీఎం ప్రధాన ఉద్దేశంతో ఏడు రకాల కులాల నాయకులతో కమిటీలను ఏర్పాటు చేసుకొని క్షేత్రస్థాయిలో కమిటీలను పటిష్టపరచుకొని ,బహుజనుల ఛానల్, పత్రిక అయిన స్నేహ,మాస్టర్ కి టీవీ,ప్రజా పాలన దినపత్రికల ద్వారా విస్తృతమైన ప్రచారం కల్పించి బహుజన రాజ్యాధికార సాధన దిశగా జరుగుతున్నటువంటి కృషిని డాక్టర్ రావు వివరించారు .నేషనల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రెసిడెంట్ అల్మన్మాన్ రాజు మాట్లాడుతూ అత్యధిక జనాభా కలిగిన బీసీ సోదరులు సమైక్యంగా కృషిచేసి శివ భాగ్యారావు చేస్తున్న బీసీ సీఎం సాధనకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు.పార్స్ అధికార ప్రతినిధి అప్పారావు మాట్లాడుతూ బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలు అభ్యుదయవాదులతో కమిటీలు ఏర్పాటు చేసుకొని అందరి సహకారంతో రాజ్యాధికార సాధన కొరకు కృషి జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా యువ నాయకుడు పుప్పాల మురళి గౌడ్ కి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులుగా నియామక పత్రము పొంది బాపట్ల అసెంబ్లీ పరిధిలోబీసీలకు నాయకులతో అదేవిధంగా ఎస్సీ ఎస్టీ మైనార్టీ అభ్యుదయ వాదులతో సత్సంబంధాలు ఉన్నాయని బాపట్ల పట్టణంలో మహనీయుల విగ్రహాల ఏర్పాటులో అందరి సహకారంతో ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహ క్లబ్ అధ్యక్షులు కాగిత సుందరదాసు, బాపట్ల కంటెంట్ ఓనర్ గురజాల శ్రీనివాసరావు, పొన్నూరు కంటెంట్ ఓనర్ అమిరి శెట్టి రమాదేవి,పార్స్ రాష్ట్ర కోఆర్డినేటర్ కటికల రవికుమార్, చేజర్ల సతీష్, మేధా గొర్ల శ్రీనివాసరావు, బాపట్ల సోమయ్య, దేవరపల్లి చెంచు బాబు, పుప్పాల నాగరాజు, మొక్కలు గడ్డ నాగబాబు, పులివర్తి శ్రీను, కర్పూరపు వాసు, ఏకశిరి నరసింహారావు, కే లాజరు, శ్రీనివాసరావు, కటికల మోషే,కందుల సాంబశివరావు, ముప్పాళ్ళ వీరాస్వామి, వీరమల్లు చెన్నారావు, మాతంగి ఏసు పాదం, బెల్లంకొండ రామ్మూర్తి,పార్స్ స్టేట్ రిటైర్డు అధ్యాపకుల అధ్యక్షులు దాసరి శ్యామ్ లివింగన్,పార్స్ ఎ.పి. స్టేట్ టీచర్సు వర్కింగ్ ప్రెసిడెంట్ కాగిత సుందరదాస్,పార్స్ పార్లమెంటు రిటైర్డు టీచర్సు అధ్యక్షులు బురదగుంట రత్నరాజు,పార్స్ రజక సంఘాల రాష్ట్ర కార్యదర్శి చేజర్ల సతీష్,సూరగాని రాజశేఖర్ గౌడ్,దాసి నాగేశ్వరరావు, షేక్ తాజుద్దీన్,చిరంజీవి నరసింహారావు,పఠాన్ రాజేష్,ప్రత్తిపాటి శ్రీనివాసరావు,గొర్ల శ్రీనివాసరావు,చల్లా వెంకటేశ్వర్లు,గండికోట రాంబాబు,బాపట్ల సోమయ్య,నందలూరి శ్రావణ్ కుమార్,చిట్టిబొమ్మ కిషోర్ గౌడ్,డా. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.








# కానరాని కలం..!

# జాడలేని జర్నలిజం...!

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో కలం కాన రాలేదు జర్నలిస్టుల జాడే లేదు అసలు ఉత్సవాలలో ఊసే లేదు మరి ఎందుకు మాపై ఇంత వివక్ష అటు ప్రభుత్వానికి ప్రజా ప్రతినిధిలో కానీ అధికారులకు కానీ మేము ఎందుకు కానరాలేదు . లేదా కావాలనే కనుమరుగు చేశారా....? దశాబ్ది ఉత్సవాల పేరిట కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేసి అన్ని శాఖలను భాగస్వాములను చేసింది ప్రభుత్వం. పారిశుధ్య కార్మికుల నుండి పరిపాలించే వారి ధాక ఎవరిని మరువని ప్రజాప్రతినిధులు అధికారులు మమ్మల్ని మాత్రం ఎందుకు మరిచింది..? అటు తొలిదశ ఉద్యమంలోనూ ఇటు మలిదశ ఉద్యమంలోనూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు శ్రమించి జనాన్ని చైతన్య పరచడంలోని ముందుంది జర్నలిజం కాదా...?జర్నలిస్టుల చేసిన సేవలు ఆ రోజుల్లో మరియు ఈ రోజుల్లో మరువలేనిది కాదా..? జర్నలిస్టులు తమదైన శైలిలో గల్లీ నుంచి ఢిల్లీ వరకు అటు ప్రత్యక్షంగానూ ఇటు పరోక్షంగాను భాగస్వాములయ్యారు రాష్ట్ర సాధనలో లాటిలు,తూటాల దెబ్బలు చవిచూసిన జర్నలిస్టులు లేకపోలేదు ఎన్నో త్యాగాలు చేసి రాష్ట్ర సాధనలో ముందున్న కలం కార్మికులు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులపై అలసత్వం ఎందుకు..? రాజ్యాంగంలో నాలుగో స్తంభమైన జర్నలిస్టులనే మర్చిపోయారు. ఎన్నో పోరాటాలు చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నాము. కనీసం ఉద్యమ కాలంలో పనిచేసిన జర్నలిస్టులను కూడా గుర్తించకపోవడం సిగ్గుచేటు వారిని గుర్తించే కనీస ఆలోచన లో కూడా లేదు నేటి ప్రభుత్వానికి అసలు ఏమవుతుంది ఈ సమాజం. ఎటు పోతుంది మీ పాలన...!నేను జర్నలిస్టుగా మాత్రం ఒకటి చెప్పదలుచుకున్నా ఈరోజు సంబరాలు జరుపుకుంటున్న అన్ని శాఖలు ఆనాడు తొలిదశ ఉద్యమంలో ఉన్నాయో లేవో తెలియదు కానీ జర్నలిస్టుల పాత్ర మాత్రం అటు తొలిదశ ఉద్యమంలోనూ ఇటు మలిదశ ఉద్యమంలోనూ చాలా చురుకుగా ఉంది తెలంగాణ సాధించుకున్న మన్న సంతోషమాలో ఉంది అదే విధంగా ఉత్సవలలో మా ఊసు లేదన్న బాధ మా గుండెల్ల నిండా ఉంది ఎన్నో అన్యాయాలను అక్రమాలను ఎత్తి చూపే మరియు ప్రశ్నించే మాకు మేము సాధించుకున్న తెలంగాణలో మాకు అన్యాయం జరిగిందని రాసుకునే స్థితి మాకు వస్తుందని ఒక జర్నలిస్టుగా నేను కలలో కూడా అనుకోలేదు ఏది ఏమైనా బాధలను దిగమింగుతాం అన్యాయాలను అక్రమాలను ఎండగడతాం

**గణిపాక రవితేజ**

# ఘనంగా మంచినీళ్ల పండుగ

(మొదటి పేజీ తరువాయి)

మిషన్ భగీరథ తాగునీటిని శుద్ధి చేసేందుకు ఎంతో మంది ఇంజనీరింగ్ అధికారులు , సిబ్బంది శ్రమిస్తున్నారని తెలిపారు. మహబూబ్‌నగర్ పట్టణంలో గతంలో 14 రోజులకు ఒకసారి తాగునీరు వచ్చేదని ఇప్పుడు ప్రతి రోజు వస్తున్నదని అలా అని నీటిని వృధా చేయవద్దని, సద్వినియోగం చేసుకోవాలని ఎక్కడైనా కొళాయిలు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాకముందు తాగునీటి కోసం ఎన్నో ఇబ్బందులు పడ్డ ప్రజలు ఇప్పుడు ప్రతి రోజు మిషన్ భగీరథ ద్వారా తాగునీరు పొందుతున్నారని అన్నారు. మంచినీళ్ల పండుగ సందర్భంగా నీటి శుద్ధి కేంద్రాల వద్ద తాగునీరు ఎలా వస్తుందో ఎలా శుద్ధి చేస్తారో ఇంజనీరింగ్ అధికారులు తెలియజేస్తారని తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 826 ఓహెచ్ఎస్ఆర్‌ల ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించడం జరుగుతున్నదని, దీనికి గుర్తుగా ఓహెచ్ఎస్ఆర్ నుండి గ్రామంలోకి ర్యాలీగా వచ్చి అక్కడ సమావేశాన్ని నిర్వహించుకొని ప్రతి రోజు తాగునీరు ఇస్తున్న వాటర్‌మెన్‌లకు సత్కారం చేయడంతో పాటు, రాష్ట్ర రాజధానిలో సైతం మంచినీళ్ల పండుగను ఘనంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు.జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రాజేశ్వర్‌గౌడ్, ఎంపీపీ సుధాశ్రీ, మున్సిపల్ చైర్మన్ ఏసి నర్సిములు, మిషన్ భగీరథ సిఈ చెన్నారెడ్డి, ఎస్ఈ శ్రీనివాస్, ఈఈలు వెంకటరెడ్డి, పుల్లారెడ్డి, తహసీల్దార్ పాండు , ఇతర అధికారులు, డిపిఓ వెంకటేశ్వర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**దేశంలో సస్యశ్యామలంగా ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ**

తెలంగాణ ప్రభుత్వం సాగు,తాగునీటికి ప్రాధాన్యం ఇవ్వడం వల్ల తెలంగాణ దేశంలోనే సస్యశ్యామలం రాష్ట్రంగా ఉందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో రాష్ట్రంలోని జలవనరులు కళకళలాడుతున్నాయనిపేర్కొన్నారు.ఆదివారం తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లోభాగంగా మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో కొత్తపల్లి మండలం ఎలగందల్ ఫిల్టర్ బెడ్ వద్ద నిర్వహించిన తెలంగాణ మంచినీళ్ల పండుగలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాకముందు సమైక్య రాష్ట్రంలో నీళ్ల కోసం అరిగోస పడ్డామని వెల్లడించారు . గోదావరి తలాపున పారుతున్నా తెలంగాణలో మేలు జరిగేది కాదని అన్నారు. బావులు, బోర్లు ఎండి పోయి నీళ్ల కోసం మూడు కిలోమీటర్ల దూరం వెళ్లేవారని తెలిపారు. వర్షాకాలంలో మానేరులాంటి రిజర్వాయర్లలల్లో నీళ్లున్నా కరెంటు లేక పంటపొలాలకు నీళ్లు అందేవి కావని పేర్కొన్నారు.గోదావరి నీళ్లను సింగరేణి బొగ్గు గనులను తెలంగాణ అభివృద్ధికి ఏమాత్రం వినియోగించలేదని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడంతొ ఒక్కసారిగా పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. మిషన్ భగీరథతో తాగు నీటి కష్టాలు దూరమయ్యాయని మంత్రి వెల్లడించారు. వ్యవసాయాన్ని పండుగ చేసేందుకు మిషన్ కాకతీయ, రైతు బంధు, రైతు బీమా, ఉచిత కరెంట్, అందుబాటులో ఎరువులు, విత్తనాలు అందిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు , కొత్తపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ రుద్రరాజు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగాకలయిక వాకర్స్ వారి ఆధ్వర్యంలో స్టేట్ ఐ టిడిపి జనరల్ సెక్రెటరీగా వేమూరి సునీల్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపిన కలయిక వాకర్స్



మధిర జూన్ 18 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో కలయిక వాకర్స్ వారి ఆధ్వర్యంలో స్టేట్ ఐ టీడీపీ జనరల్ సెక్రెటరీగా ఎన్నికైన గౌరవ సభ్యులు. తెలుగు దేశం నాయకులు. శ్రీ వేమూరి సునీల్ కుమార్ స్టేట్ ఐటీడీపీ జనరల్ సెక్రటరీ గా ఎన్నికైన సందర్భంగా కలయిక వాకర్స్ క్లబ్ శుభాకాంక్షలు తెలియ చేస్తూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తు లో మరింత ముందుకు వెళ్ళాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూఅలాగే మరో క్లబ్ సభ్యులు కన్నెధార చంద్రశేఖర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమం లో కలయిక వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ఇరుకుళ్ళ బాలకోటేశ్వరరావు, సభ్యులు టీవీ రెడ్డి, పరాంకుశం శ్రీనివాసరావు, వాసంశెట్టి కోటేశ్వరరావు, %తీష% కోటయ్య, కరెంట్ రెడ్డి, అప్పన లక్ష్మి నారాయణ, టైలర్ రమేష్, కేశవరావు, చెడే కోటేశ్వరరావు, నాళ్ల నారాయణ, టీవీ కోటేశ్వరరావు, నేరెళ్ల శ్రీను, కాజా శ్రీనివాసరావు, కేతేపల్లి శ్రీనివాసరావు, బండి వెంకటేశ్వర్లు, కుడుదుల వెంకన్న తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు.

## వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ పై పోటీ చేస్తా : ఇండియన్ ఐక్యత పార్టీ అధినేత జైహింద్ గౌడ్




హైదరాబాద్ (ప్రజాపాల న ప్రతినిధి): బడుగు బలహీన వర్గాలకు చేయూత నిచ్చేందుకు ఇండియన్ ఐక్యత పార్టీ ఏర్పడిందన్నారు పంజాల జైహింద్ గౌడ్. సోమాజి గూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బహుజనుల కోసం పోరాడే పార్టీ ఏది లేదని, ప్రతీ పార్టీ ఒక అగ్ర కులానికి సంబందించినవే అని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తి తో తాను నాడు ఆయన చరిత్రను సినిమా గా తీశానని అన్నారు.తాను 2003 నుండే బీసీల ఐక్యతకు కృషి చేస్తున్నానని,వందల మంది అమరవీరుల సాక్షిగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని,ఏ పార్టీ వల్ల కూడా బహుజనులకు నేటి వరకు న్యాయం జరగలేదన్నారు.రానున్న రోజుల్లో బహుజనులకు రాజ్యాధికారం సాధించేందుకు పోరాటం చేస్తామన్నారు.తెలంగాణ లో సామాజిక న్యాయం కోసం కృషి చేస్తుందని, వచ్చే ఎన్నికల్లో పార్టీ తరపున అన్ని నియోజక వర్గాలలో పోటీ చేస్తామన్నారు. తాను ముఖ్యమంత్రి కెసిఆర్ పై పోటీ చేస్తానని ఆయన తెలిపారు. బహుజనులను చట్ట సభలకు పంపడమే తమ పార్టీ లక్ష్యమని,తెలంగాణలో బహుజనుల పార్టీ గా ఇండియన్ ఐక్యత పార్టీ నిలుస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పంజాల జైహింద్ గౌడ్,సినీ ప్రొడ్యూసర్ ఎం ఎం మాలిక్ ఖురేషి, టి. సురేష్ కుమార్,రవీందర్ గౌడ్, శశి, శ్రీనివాస్ గౌడ్, మహేష్ కుమార్, చలపతి,కంకణాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బీ అధికారులరా.. మీ నిర్లక్ష్యానికి ఇంకా ఎంతమంది బలికావాలి..?: బెజవాడ రవి సిపిఐ



మధిర రూరల్ జూన్ 18 ప్రజాపాలన ప్రతినిధి :మధిర నియోజకవర్గం లోని అన్ని మండలాలలో ఆర్ బీ రోడ్లు అధ్వాన్నంగా ఉన్న సంగతిని నియోజకవర్గంలోని ప్రజలు, మీడియా మిత్రులు అనేకరకాలుగా ఇక్కడి ప్రజాప్రతినిధుల దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకొచ్చినా దున్నపోతు మీద వాన కురిసిన విధంగా అధికారుల తీరు ఉందని బెజవాడ రవి విమర్శించారు.పోలీసుఅధికారులు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రజల సహకారంతో కొన్నిచర్యలు తీసుకుంటున్నా.అస్సలు ప్రమాద హెచ్చరిక బోర్డులు, మూలమలుపులు సూచిక బోర్డులు ఏర్పాటు చేయవలసిన బాధ్యత, మరమ్మత్తులు చేయవలసిన ఆర్ అండ్ బీ అధికారులు ఈ ఈ కానీ, డీ ఈ లు కానీ, ఏ ఈ లుకానీ ఎక్కడా రోడ్లవెంట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన దాఖలాలు లేవని, ప్రమాదాలలో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నా కనీసం మానవత్వంతోనైనా ప్రమాదం జరిగే ప్రాంతాలలో మరమ్మత్తులు నిర్వహణ మరియు హెచ్చరికల బోర్డులు పెట్టాలన్న ఇంగితం కూడా అధికారులకు లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.మధిర నియోజకవర్గంలోఆర్ అండ్ బీ అధికారులు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలలో హెచ్చరిక బోర్డులు పెట్టకపోవడం వలన ఈ రోడ్డు నుండి కొత్తగా ప్రయాణించే అనేకమంది వాహనదారులు ప్రమాదలబారిన పడి తమ విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని, కొన్నిసందర్భాలలోక్షతగాత్రులవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మీ నిర్లక్ష్యం వలన ఇంకొక ప్రమాదం జరిగి ప్రాణం పోతే దానికి పూర్తి భాద్యత మధిర ఆర్ అండ్ బీ అధికారులే వహించవలసి ఉంటుందని, లిజూన్ నెలాఖరువరకు మధిర నియోజకవర్గం లోని ఆర్ అండ్ బీ పరిధిలోని నిత్యం ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి మరమ్మతులను హెచ్చరికల, సూచికల బోర్డులను ఏర్పాటుచేయాలనిలేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రంలోని ఆర్ అండ్ బీ ఆఫీస్ ముట్టడికి పిలుపునిస్తామని బెజవాడ రవి హెచ్చరించారు.

## మా తాండాలో మంచి నీళ్ల పండుగ: సర్పంచ్ కర్ర సుశీల రమేష్ చౌహాన్





హైదరాబాద్ 18 జూన్ ప్రజాపాలన: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 2వ తేదీ నుండి 22వ తేదీ వరకు రోజు వారి కార్యక్రమాలతో ప్రణాళిక తయారు చేసి అదే వరుస క్రమంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా రోజు వారీగా కార్యక్రమాలను వివిధ శాఖల అధికారులు ఆయా జిల్లా పరిపాలనా అధికారుల సారధ్యంలో ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రజల సహకారం తో ఘనంగా నిర్వహిస్తున్నారు. జూన్ 18వ తేదీన తాగునీటి దినోత్సవం రాష్ట్రంలో ఘనంగా నిర్వహించారు .సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ నియోజకవర్గ పరిధిలో తాగునీటి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లాలో అత్యధిక తాండాలు ఉన్న ప్రాంతం నారాయణ్ ఖేడ్ నియోజకవర్గం. ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ల ద్వారా తాగునీటి సౌకర్యం కల్పిస్తామని తెలంగాణ రాష్ట్ర నినాదాన్ని నిజం చేశారు.కల సాకారం అయింది. మారుమూల గిరిజన తండాలకు కూడా మిషన్ భగీరథ లాంటి బృహత్తర పథకం ద్వారా తాగునీటి సౌకర్యం తెలంగాణ రాష్ట్రప్రభుత్వం కల్పించింది.గిరిజనుల నీటి గోస తీర్చిన దేవుడు కేసీఆర్ అని నారాయణ్ ఖేడ్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కర్ర చాంది భాయ్ చౌహాన్ అన్నారు.భూమిపై ఉండే చెట్టు చేమ సమస్త జీవరాశులకు ప్రాణాధారమైనది నీరు మాత్రమే. గత ప్రభుత్వాల కాలంలో తాగు నీటి కోసం మనందరం విలవిల లాడిన రోజులను గుర్తు చేశారు. మారుమూల ప్రాంతాలైన గిరిజన తండాలు నీటి గోసతో తల్లడిల్లే వని అన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి నల్ల అందించిన దేవుడు కేసీఆర్ అని మహిళలు అందరు ఋణపడి ఉన్నామన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో తాండాల అభివృద్ధి చెందాయని కర్ర చాంది భాయ్ చౌహాన్ అన్నారు. నారాయణ్ ఖేడ్ మండలం పరిధిలోని చల్లగిద్ద తండాలో ఆదివారం సర్పంచ్ కర్ర సుశీల రమేష్ చౌహాన్ ఆధ్వర్యంలో జల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ... అపర భగీరథుడి లా ముఖ్య మంత్రి కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటిని తెలంగాణ పల్లెలకు అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.

## సీఎం సహాయ నిధి ఎల్. ఓ. సీ లబ్ధిదారుడికి అందజేత


P. Rajasekhar Reddy

CHIEF MINISTER'S OFFICE

(Rupees Two Lakh Fifty Thousand Only)

బోనకల్, జూన్ 18 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని రావినూతల గ్రామ పడమర తండా నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన బానోతు రాజేష్ తండ్రి కృష్ణ గత కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. నిరుపేద కుటుంబం కావున ఆర్థిక స్థోమత లేక కుటుంబ సభ్యులు గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ ని ఆశ్రయించగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు సలహా మేరకు హైదరాబాదులోని నిమ్స్ హాస్పటల్ నందు ఎస్టిమేషన్ కాఫీ ద్వారా ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరావు సిఫారసుతో 2.5 లక్షల రూపాయల ఎల్ ఓ సి ను లబ్ధిదారుడికి అందజేశారు.బానోతు కృష్ణ కుటుంబ సభ్యులు గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## గీత కార్మికుడి కుటుంబానికి జాగృత్ ట్రస్ట్ చేయూత



బోనకల్, జూన్ 18 ప్రజా పాలన ప్రతినిధి: ప్రమాదవశాత్తు తాటి చెట్టు మీద నుంచి జారిపడి దుర్మరణం చెందిన గీత కార్మికుడి కుటుంబానికి ఖమ్మం నగరానికి చెందిన జాగృత్ ట్రస్ట్ అండగా నిలిచింది. పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసింది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామానికి చెందిన బంధం నాగేశ్వరరావు (53) వృత్తిరీత్యా గీత కార్మికుడు. పది రోజుల క్రితం కల్లు సేకరించేందుకు తాటి చెట్టు ఎక్కాడు.. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు చెట్టు నుంచి కింద జారిపడ్డాడు. తీవ్రమైన గాయాలు కావడంతో మృతి చెందాడు. రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం, పైగా ఇద్దరు ఆడపిల్లలు సంతానం కావడంతో నాగేశ్వరరావు భార్య కంటికి ధారగా విలపిస్తోంది. ఆ కుటుంబం పరిస్థితి తెలుసుకున్న ఖమ్మం నగరానికి చెందిన జాగృత్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ ఆదివారం ముష్టికుంట్లకు వెళ్లారు. నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.. మునుముందు రోజుల్లోనూ అండగా ఉంటానని ఆ కుటుంబానికి హామీ ఇచ్చారు.. నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుల తోట రామాంజనేయులు, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బంధం నాగేశ్వరరావు, భారత రాష్ట్ర సమితి మండల నాయకులు బంధం నాగేశ్వరరావు,సిపిఎం నాయకురాలు మాజీ సర్పంచ్ బంధం వెంకట రాజ్యం, ట్రస్ట్ ప్రతినిధులు కేశగాని నరసింహ రావు, తోట నాగకృష్ణ, సంపెట కృష్ణ, గ్రామ పెద్దలు బోయినపల్లి కొండలరావు,అమరేసి సీతయ్య, బంధం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలోతెలంగాణ మంచి నీళ్ల పండుగ



మధిర జూన్ 18 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు మున్సిపల్ చైర్మన్ మొండితోక లత జయకర్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలో తెలంగాణ మంచినీళ్లు పండగ సందర్భంగాఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూభారత దేశం లో ఉచితంగా ఇంటింటికి 100% స్వచ్ఛమైన మంచినీటిని అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత తెలిపారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈరోజు మంచినీళ్ల పండుగ మధిర మున్సిపల్ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా నూటికి నూరు శాతం గృహాలకు నల్లాల ద్వారా శుద్ధిచేసిన మంచినీటిని సరఫరా చేస్తున్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ. రాష్ట్రంలో ప్రతీ ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోకెల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. రాష్ట్రంలో శుద్ధిచేసిన మంచినీటిని సరఫరా చేస్తూ ఫ్లోరైడ్ సమస్యను సమూలంగా నిర్మూలించింది తెలంగాణ ప్రభుత్వం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి ఏఈ నరేష్ రెడ్డి వైస్ చైర్మన్ విద్యాలత 8వ వార్డు కౌన్సిలర్ అప్పారావు 10వ వార్డ్ కౌన్సిలర్ మల్లాది వాసు 11వ వార్డ్ కౌన్సిలర్ మాధురి 7వ వార్డ్ కౌన్సిలర్ కళ్యాణి 19వ కౌన్సిలర్ మాధవి బిఆర్ఎస్ జిల్లా నాయకులు మొండితోక జయాకర్ ఆర్..పిలు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

### మంచాలలో మంచినీటి దినోత్సవంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి




ఇబ్రహింపట్నం జూన్ తేది 18 ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలులో భాగంగా ఈరోజు మంచినీటి దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మంచాల మండల కేంద్రంలో నిర్వహించిన మంచినీటి దినోత్సవ వేడుకలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని, మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు వద్ద మహిళలతో కలిసి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే 10లక్షల రూపాయలుతో గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు మంజూరు చేశారు.తెలంగాణదశాబ్దిఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచాల మండల తాసిల్దార్ కర్ర అనిత , మంచాల మండల ఎంపీపీ నర్మదా లచ్చిరాం , మండల అధ్యక్షుడు చీరాల రమేష్, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నక్కలగరుబులో మంచినీళ్ల పండుగ



మధిర రూరల్ జూన్ 18 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో నక్కలగరుబు గ్రామంలోతెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ రోజు మధిర మండలం నక్కలగరుబుబుచ్చిరెడ్డిపాలెంలో గ్రామ సర్పంచ్ మునగా వెంకట్రావమ్మ ఆధ్వర్యంలో మంచినీళ్ల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామంలో మిషన్ భగీరథ పేరుతో పైపు లైన్లు ఏర్పాటు చేసి స్వచ్ఛమైన తాగునీటిని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి హేమలత,మల్టి పర్పస్ వర్కర్స్,గ్రామస్తులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం


సోమవారం 19, జూన్ 2023

## ప్రగతిపొద్దు పొడిచింది ఇప్పుడేనా?

నేను అమితంగా గౌరవించే ఇద్దరు వృద్ధ భారతీయులు గత నెలలో కీర్తిశేషులు అయ్యారు. ఒకరు ముంబైలోను, మరొకరు బెంగళూరులోను మరణించారు. నూరేళ్ల సంపూర్ణ జీవితానికి చేరువవుతూ మరలి రాని సుదూర తీరాలకు సాగిపోయారు. వారిలో మొదటి వ్యక్తి ఉదయ్‌పూర్ సంస్థానంలోనూ, రెండవ వారు మద్రాస్ ప్రెసిడెన్సీలోని పట్టణాలలోను పెరిగారు. బ్రిటిష్ రాజ్ అంతిమ సంవత్సరాలలో ఆ ఇరువురూ యుక్త వయస్సుకు వచ్చారు. నవ యవ్వనంనుంచే శాస్త్ర, సాంకేతిక రంగాలలో విశేష శ్రద్ధాసక్తులు చూపారు. మొదట బ్రిటిష్ ఇండియాలోను పిదప యునైటెడ్ కింగ్‌డమ్ లోనూ ఇంజనీర్లుగా శిక్షణ పొందారు. పాశ్చాత్య దేశాలలోనే స్థిరపడి, జీవితాన్ని మరింత సంపద్వంతమూ, సౌఖ్య పూరితమూ చేసుకునే అవకాశమున్నప్పటికీ ఇరువురూ 1947లో స్వదేశానికి తిరిగి వచ్చారు. కొత్తగా స్వాతంత్ర్యం పొందిన తమ జన్మభూమి భారత్ సర్వతోముఖ వికాసానికి తమ వంతు తోడ్పాటునందించాలన్నదే ఆ విద్యావంతుల ఆకాంక్ష. స్వదేశానికి తిరిగివచ్చిన ఆ యువ ఇంజనీర్లు, భారత్‌లో ఉన్న ?బహుళ జాతి కంపెనీలలో గానీ లేదా టాటాలు, కిర్లోస్కర్ల యాజమాన్యంలో ఉన్న ప్రైవేట్ ఇంజనీరింగ్ కంపెనీలలో కానీ చేరలేదు. అంతగా లాభప్రదం కాని (అయితే వారిదృష్టిలో విశేష గౌరవప్రదమైన) ప్రభుత్వ రంగ సంస్థలలోనే చేరారు. ఇటీవలే మరణించిన ఈ భారతీయులు ఇరువురూ పరస్పరం పూర్తిగా అపరిచితులు. వారితో నాకు పరిచయ భాగ్యమున్నది. ఒకరు మా నాన్నగారి చిన్న తమ్ముడు, మరొకరు ఒక సన్నిహిత మిత్రుని తండ్రి. ఇరువురివీ ఒకే విధమైన జీవితాలు. వృత్తి ధార్మికులు. మన మాతృభూమిగా మనం చెప్పుకుంటున్న ఈ దేశంలో ఒక మానవతా పరిపూర్ణ సమాజ నిర్మాణానికి ఆనాటి జాతి పెద్దల స్ఫూర్తితో తమ తోడ్పాటు నందించిన స్వార్థరహితులు. ఉదయ్‌పూర్ ఇంజనీర్ తన వృత్తి జీవితమంతా భారతీయ రైల్వేలలో గడిపారు. కోట్లాది భారతీయులకు రైల్వేలే ముఖ్య ప్రయాణ సాధనాలు. రైల్వేవ్యవస్థ సమర్థత, విశ్వసనీయతపైనే కొత్తగా ఆవిర్భవించిన భారత గణ తంత్ర రాజ్య సమస్త జీవితమూ ఆధారపడి ఉంది. రైల్వేల సమర్థత, విశ్వసనీయతను ఇతోధికంగా పెంపొందించేందుకు నా స్నేహితుని తండ్రి విశేష కృషి చేశారు. ముంబై-వడోదర రైలు మార్గంలో విద్యుత్ రైళ్లను ప్రవేశపెట్టడంలో ఆయన కీలకపాత్ర వహించారు. తద్వారా లక్షలాది ప్రజలు రోజూ వేగవంతంగా, సౌఖ్యంగా ప్రయాణించేందుకు ఆయన తోడ్పడ్డారు. మా నాన్నగారి చిన్న తమ్ముడు, దక్షిణాదికి చెందిన ఇంజనీర్ తన వృత్తి జీవితంలో తొలి సంవత్సరాలను భారత వాయుసేనలో గడిపారు. ఆ తరువాత హిందుస్థాన్ ఎయిరోనాటిక్స్ లిమిటెడ్‌లో వివిధ హోదాలలో పని చేశారు. రక్షణ ఉత్పత్తులలో దేశం స్వావలంబన సాధించేందుకు హెచ్‌ఏఎల్ ఇంజనీర్‌గా ఆయన నిర్ణయాత్మక కృషి చేశారు. తొలుత దేశీయ విమానాల రూపకల్పన, నిర్మాణ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొన్నారు. ఆ తరవాత మిగ్ 21 లాంటి విదేశీ యుద్ధ విమానాలను దేశీయంగా ఉత్పత్తి చేయడంలో కీలక పాత్ర వహించారు. ఆయన ఉత్పత్తి చేసిన యుద్ధ విమానాలు మన జాతీయ భద్రతకు విశేషంగా తోడ్పడ్డాయి. భారత ప్రజలను స్వావలంబన పథంలో వడిగా ముందుకు నడిపించాయి. మా బాబాయి నాకు గర్వకారణం. స్వదేశంలోనే నివశిస్తూ వృత్తి జీవితం లేదా విద్వత్ కృషిని ఇక్కడే నిర్వహించాలన్న నా నిబద్ధతకు స్ఫూర్తి మా బాబాయే. హెచ్‌ఏఎల్ నుంచి ఉద్యోగ విరమణ అనంతరం ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో ఆయన బోధించారు. ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియాను అభివృద్ధి పరచడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. సామాజిక, మానవీయ శాస్త్రాల విద్యార్థినైన నాకు మా బాబాయి ఇంజనీరింగ్ కృషిపై అంతగా అవగాహన ఉండేది కాదు. అయితే ఆయనలో కుల పరమైన ఆభిజాత్యం, మత సంకుచితత్వం ఏ కోశానా ఉండేవి కావు. ఆయనలోని ఈ గుణం నాకు బాగా నచ్చింది. ఆయన పినతండ్రులలో ఒకరు సంఘసంస్కర్త ఆర్. గోపాలస్వామి అయ్యర్. మైసూరు సంస్థానంలో దళితుల అభ్యున్నతికి ఆయన కృషి చేశారు. గోపాలస్వామి ప్రభావం మా బాబాయిపై ఉన్నది. అలాగే భారత వాయుసేనలో ఉద్యోగ జీవితం మా బాబాయిలో మత భావాలను విశాలం చేసింది. భారతదేశ సాంస్కృతిక వైవిధ్యం పట్ల ఆయనకు అపార అవగాహన ఉండేది. ఆ వైవిధ్యాన్ని ఆయన అమితంగా గౌరవించేవారు. మంగళూరులో పెరిగిన బాలుడు తన మొదటి డిగ్రీని బెనారస్‌లో తీసుకున్నాడు. ఉద్యోగ జీవితం తుదినాళ్లలో ఒడిషాలోని ఒక గిరిజన ప్రాంతంలో గల హెచ్‌ఏఎల్ ఫ్యాక్టరీలో మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉండేవారు. నా పరిశోధనల నిమిత్తం నేను ఆ గిరిజన ప్రాంతానికి వెళ్లినప్పుడు అక్కడ ప్రతి ఒక్కరూ మా బాబాయి గురించి అత్యంత గౌరవంగా మాట్లాడడాన్ని గమనించాను. ఉదయ్‌పూర్ ఇంజినీర్‌తో నాకు స్వల్ప పరిచయం మాత్రమే ఉన్నది. అయితే ఆయన కూడా భారతదేశంపై విశాల దృక్పథంతో ఉండేవారు. ఎటువంటి సంకుచితత్వాలూ ఆయనలో ఉండేవి కావు. లలితకళలు, చేతి వృత్తులకు ప్రాధాన్యమిచ్చిన విద్యాభవన్ అనే ప్రగతిశీల పాఠశాలలో ఆయన చదువుకున్నారు. రైల్వేలలో చేరడం ద్వారా ఆయన సామాజిక అవగాహనలు విశాలమూ ప్రగాఢమూ అయ్యాయి. భారత ప్రజలలోని అపార వైవిధ్యం సాయుధ బలగాలలో కంటే భారతీయ రైల్వేల సిబ్బందిలోనే ఎక్కువగా ప్రతిబింబించేది. రాజస్థాన్‌కు సాంస్కృతికంగా, భౌగోళికంగా చాలా దూరంలో ఉన్న ప్రాంతాలలోనే ఈ ఇంజనీర్ జీవితం గడిచింది. ఈ ఇంజినీర్లు ఇరువురూ తమ వృత్తి ధర్మ నిర్వహణలో ప్రజలకు ఇతోధిక మేలు చేశారు. వ్యక్తిగత జీవితాలలోనూ వారు ఆదర్శ ప్రాయులే. తండ్రిగా, భర్తగా తమ బాధ్యతలను ఇరువురూ విశాల భావాలతో నిర్వహించారు. తోబుట్టువుల శ్రేయస్సును కాంక్షించారు. సహచరుల, స్నేహితుల సంక్షేమంపై శ్రద్ధ చూపారు. ఇరువురూ ఎటువంటి పురుష దురహంకార వైఖరులు లేని విశాలహృదయులు. మా బాబాయి చనిపోయినప్పుడు ఆయనతో నలభై ఏళ్ల పరిచయమున్న నా సతీమణి, గాంధీ గురించి జార్జి ఆర్వెల్ అన్న మాటలను గుర్తు చేసుకున్నారు 'మహాత్ముడు స్వచ్ఛమైన మానవతా పరిమళాలను వెనుక వదిలివెళ్ళారు' అని ఆర్వెల్ వ్యాఖ్యానించాడు. నా స్నేహితుని తండ్రి విషయంలో కూడా ఇది పూర్తిగా వర్తిస్తుంది. ఇంతకూ ఈ ఉదాత్త వ్యక్తులు ఎవరో నేను చెప్పలేదు కదూ! ఆ విషయానికే వస్తున్నాను. కర్ణాటకకు చెందిన ఇంజినీర్ సుబ్రమణియమ్ చెన్నకేశుబీ రాజస్థాన్ ఇంజినీర్ పేరు శ్రీగోపాల్ త్రివేది. స్నేహితులు, కుటుంబమూ, సహచరులూ ఆ ఇరువురినీ ఎంతగానో అభిమానించేవారు. ఎన్నో మధుర స్మృతులను వారు దాచుకున్నారు. ఇరువురి జీవితాలూ అర్థవంతమైనవి. ఇరువురూ నిజమైన జాతి నిర్మాతలు. మన చారిత్రక గతాన్ని గురించిన వర్తమాన దృక్పథాలు వారిని అలా గౌరవించడానికి ఒప్పుకోక పోవడం ఎంతైనా శోచనీయం. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇటీవల తన ప్రసంగాలలో, గత ఎనిమిది-తొమ్మిది సంవత్సరాలలో, అంటే తాను ప్రధానమంత్రిగా వచ్చిన తరువాత, జాతి సాధించిన పురోగతి గురించి పదే పదే ప్రస్తావిస్తున్నారు. అటల్ బిహారీ వాజపేయి నేతృత్వంలోని గత ఎన్‌డిఏ ప్రభుత్వం నిర్వహించిన నిర్మాణాత్మక కృషి (మౌలిక సదుపాయాల రంగం ఇందుకొక ఉదాహరణ)ని సైతం మోదీ అంగీకరించకపోవడం విస్మయం కలిగిస్తోంది. 1947లో

# అసత్యాల గ్రహణంలో చరిత్ర !

మళ్లీమనం, భారతదేశ గతం చుట్టూ తిరుగుతున్న ఒక నిరంతర, ఎంతకూ తేలని చర్చ నడుమ ఉన్నాం. మన చరిత్రపైనా, ముఖ్యంగా మొగల్ సామ్రాజ్య కథ- పాఠశాలల్లో బోధిస్తున్న తీరు తెన్నులపైనా మనలో కొంతమందికి తీవ్ర ఆక్షేపణ ఉన్నది. గతాన్ని గురించిన మిథ్యా జాతీయవాద దృక్పథానికి పేరు పొందిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, దాని అనుబంధ సంఘాల వారు తమ సహచర పౌరులు కొంతమందిని విదేశీయులుగా పరిగణిస్తున్నారు. ఆ 'విదేశీయులు' మధ్యయుగాల ముస్లిం పాలకుల సంతతి వారని ఈసడిస్తున్నారు. నిజం చెప్పాలంటే, మధ్యయుగాల నాటి టర్కో -ఆఫ్ఘాన్ లేదా అరబిక్ ప్రభువర్గం వారు తమ పూర్వీకులని చెప్పుకునే, చెప్పుకోగల వారు నేడు దేశంలో అసలు లేరు. భారతీయ ముస్లింలలో అత్యధికులు పలు కారణాలతో ఇస్లాంను స్వీకరించిన హిందూ మతస్థులే. ఆ హిందువులలో కొంతమంది బలవంతపు మత మార్పిళ్ల వల్లే ముస్లింలు అయ్యారన్నదీ వాస్తవమే. చరిత్ర విషయమై ప్రస్తుత అధికార రాజకీయ శ్రేణులు చిరాకుపడడానికి అసలు కారణం రాజకీయమే. అల్పసంఖ్యాకులకు వ్యతిరేకంగా అధిక సంఖ్యాకులను రెచ్చగొట్టి ఎన్నికలలో లబ్ధి పొందడానికే, ఏడు శతాబ్దాల ముస్లిం సుల్తానుల పాలన పూర్తిగా మత సంఘర్షణలమయంగా చిత్రిస్తున్నారు. ఈ భావనను కొంతమంది గుడ్డిగా విశ్వసిస్తున్నారు. ఈ వికృత ప్రచారం ఇప్పుడు ఒక జాతీయ కాలక్షేపంగా పరిణమించింది. చరిత్ర గురించి తప్పుడు కథనాలు విస్తృతంగా ప్రచారమవుతున్నాయి. వాట్సాప్ నెట్‌వర్క్ ద్వారా నిత్యం ప్రచారమవుతున్న విద్వేష భావాలను మనలో చాలామంది మనస్సుకు ఎక్కించుకుంటున్నారు. రక్త గతం చేసుకొంటున్నారు. మరింత విచారకరమైన విషయమేమిటంటే భారత జాతీయోద్యమ ఘట్టాలతో సహా మన గత రెండు శతాబ్దాల చరిత్ర వక్రీకరణకు గురవుతోంది. భారత స్వాతంత్ర్య పోరాట మహోదాత్త చరిత్రను సంకుచితపరుస్తున్నారు. ఈ 'కొత్త చరిత్ర' మన జాతీయోద్యమ నాయకుల మధ్య అభిప్రాయ విభేదాలను నొక్కి చెపుతోంది. నెహ్రూ,- పటేల్, బోస్,- గాంధీల మధ్య వివిధ అంశాలపై ఉన్న విభేదాలకు అనవసర ప్రాధాన్యమిస్తూ బ్రిటిష్ వలస పాలకులకు వ్యతిరేకంగా వారు సమైక్యంగా చేసిన పోరాట చరిత్రను తక్కువ చేస్తున్నారు. గాంధీ, నెహ్రూ, పటేల్, మౌలానా ఆజాద్ తదితరులు హిందూ మహాసభ, ముస్లిం లీగ్‌ల



నేతృత్వంలోని మతతత్వ శక్తులను సమైక్యంగా సవాల్ చేశారు. ప్రస్తుత పాలకుల కరడుగట్టిన మతతత్వం మౌలానా ఆజాద్‌ను సైతం సహించలేకపోతోంది. ఏ విచ్ఛిన్నకర ధోరణులకు వ్యతిరేకంగా ఆజాద్ తన జీవితమంతా పోరాడారో ఆ సంకుచితత్వ వైఖరులకే ఇప్పుడు ఆయన బాధితుడు అయ్యారు. ఇప్పుడు కొంతమంది చరిత్రకారులు బీజేపీ రాజకీయ అవసరాలకు అనుగుణంగా కథలు అల్లుతున్నారు. వారిలో చాలామంది అసలు చరిత్రకారులే కాదు. అధికార పార్టీ రాజకీయ భావజాలానికి అనుగుణంగా ఆర్థికవేత్తలు సైతం చరిత్ర గ్రంథాలను రాసేస్తున్నారు. దీనివల్ల సత్యానికి గ్రహణం పడుతోంది. చరిత్ర రచన,- బోధనలో ఎన్‌సిఇఆర్‌టి, ఐసీహెచ్‌ఆర్ (భారతీయ చారిత్రక పరిశోధనా మండలి) జోక్యాన్ని ఈ సంకుచిత భావజాల దృక్కోణం నుంచే అర్థం చేసుకోవలసి ఉంది. ప్రస్తావిత దృక్కోణం నుంచి రాసినప్పుడు అది ఒక అసంబద్ధ చరిత్ర మాత్రమే అవుతుంది. ఉదాహరణకు మొగల్ చక్రవర్తుల ఆస్థాన చరిత్రకారుల కథనాలను ఉపేక్షిస్తే భావి తరాలకు మొగల్ చరిత్ర మాత్రమే కాకుండా తోడర్ మల్, తాన్‌సేన్, మాన్ సింగ్, బీర్బల్ మొదలైన ఉదాత్త చారిత్రక పురుషుల గొప్ప వారసత్వాన్ని సైతం కోల్పోవలసివస్తుంది. అక్బర్ గురించిన ప్రస్తావన లేకుండా మహారాణా శౌర్యాన్ని వర్ణించగలమా? ఔరంగజేబు రాజ్యాధికారం కోసం సొంత అన్నదమ్ములనే హతం చేశాడు. కానీ, పెద్దన్న దారా షుకో గొప్ప విద్వాంసుడు. కొన్ని ఉపనిషత్‌లను పర్షియన్ భాషలోకి అనువదించాడు. 17వ శతాబ్దంలో దారాను మించిన ఉదారవాది మరొకరు మన సమాజంలో లేదు. నాడు ఔరంగజేబుకు ఎంతో మంది రాజపుట్ కులీనులు మద్దతిచ్చారు. మరెవ్వరికంటే ఔరంగజేబే తమ ప్రయోజనాలను సమర్థంగా కాపాడగలడనే భరోసా ఉండడం వల్లే అతడికి వారు మద్దతునిచ్చారు. తమ తమ ప్రయోజనాలను కాపాడుకునేందుకు రాజపుట్ కులీనులు మొగల్స్‌కు బాసటగా నిలబడ్డారు. ప్రాచీన భారతదేశ చరిత్రలో మహోన్నతుడైన అశోకుడుని సైతం ఈ మతతత్వవాదులు తప్పుపడుతున్నారు. బౌద్ధ మతానుయాయిగా అశోకుడు అహింసా సిద్ధాంతాలను అనుసరించడం వల్లే మౌర్య సామ్రాజ్యం బలహీనపడిందనేది వారి వాదన. ఈ వివాదంలోకి నెహ్రూను సైతం లాగారు. స్వాతంత్ర్యానంతరం ఆయన అనుసరించిన సోషలిస్ట్ సిద్ధాంతాలకు మద్దతుగానే అశోకుడి చరిత్రను సమున్నతంగా రాశారని ఆరోపిస్తున్నారు. 1916 మే 31న అహ్మద్‌నగర్‌లో లోకమాన్య బాల గంగాధర్ తిలక్ ఒక ఉపన్యాసాన్ని వెలువరిస్తూ 'విదేశీయుడు అంటే ఎవరు?' అనే విషయాన్ని తర్కించారు. 'అహ్మద్‌నగర్‌ను పాలించిన ముస్లిం రాజులు (నేను వారిని ముస్లిం విదేశీయులు అనను) ఈ దేశానికి వచ్చి ఇక్కడే నివసించారు. స్థానిక పరిశ్రమలు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వారి మతం భిన్నమైనది కావచ్చు' అన్నారు తిలక్. జాతీయ అస్తిత్వాన్ని నిర్వచించడంలో మతపరమైన వ్యత్యాసాలకు ప్రాధాన్యం లేదన్నదే తిలక్ సునిశ్చిత విశ్వాసం. 'ఆ పరాయివాడు నా వలే దేవాలయానికి వచ్చి నేను ప్రార్థించే దేవుడిని ప్రార్థించకపోవచ్చు, నాతో పంక్తి భోజనం చేయకపోవచ్చు. అయితే ఇవన్నీ అల్ప విషయాలు' అని తిలక్ స్పష్టంగా అన్నారు. 'స్వరాజ్యం నా జన్మ హక్కు' అని ఉద్ఘోషించిన తిలక్ ఆ స్వరాజ్యంలో ఎవరు ఉంటారనే విషయాన్ని కూడా విస్పష్టంగా వివరించారు. చరిత్ర గురించిన ఇటువంటి సమ్మిళిత దృక్పథాన్నే ఇతర జాతీయోద్యమ నాయకులూ వ్యక్తం చేశారు. నేతాజీ సుభాష్ చంద్ర బోస్‌ను ప్రస్తుత పాలకులు అమితంగా గౌరవిస్తున్నారు. అంతకంటే ముఖ్యంగా ఆయన చారిత్రక అవగాహనను అర్థం చేసుకోవలసి ఉన్నది. భారతదేశ గతాన్ని గురించి బోస్ తన 'ది ఇండియన్ స్ట్రగుల్'లో భారతదేశానికి ముస్లింల ఆగమనం గురించి ఇలా రాశారు: 'ముస్లింల రాకతో ఒక కొత్త సంస్కృతీ సమన్వయం క్రమంగా రూపుదిద్దుకున్నది. హిందువుల మతాన్ని అంగీకరించకపోయినప్పటికీ ముస్లింలు ఈ సమాజంలో సంపూర్ణంగా కలిసి పోయారు. పరస్పర సహకారంతో కొత్త కళలు, సంస్కృతి ప్రభవించాయి. ఇవి పాత సంస్కృతీ రూపాలకు పూర్తిగా భిన్నమైనవి. అయినప్పటికీ అవి పరిపూర్ణంగా భారతీయమైనవి. వాస్తుకళ, చిత్రకళ, సంగీతంలో రెండు భిన్న సంస్కృతీ సంప్రదాయాల సమ్మేళనం పూర్తిగా ప్రతిబింబించింది'. అక్బర్ చక్రవర్తి గురించి సుభాష్ ఇలా రాశారు: 'భారతదేశాన్ని రాజకీయంగా సమైక్యం చేయడంలోనే కాకుండా సమన్వయ సంస్కృతిని సృష్టించడంలోనే అక్బర్ గొప్పదనం ఉన్నది. పాత సంస్కృతిని తిరస్కరించకుండానే కొత్త సంస్కృతిని సృష్టించడంలో ఆయన సఫలమయ్యారు. హిందూ-ముస్లింల సమన్వయ సహకారాల? ప్రాతిపదికన విశాల సామ్రాజ్య రాజ్యయంత్రాంగాన్ని ఆయన అభివృద్ధిపరిచారు'. మొగల్ సామ్రాజ్య పాలన హిందూ-ముస్లిం కులీనుల సహకారం ప్రాతిపదికగా జరిగిందన్నది స్పష్టం. ఇరువర్గాల మధ్య అప్పుడప్పుడూ విభేదాలు తలెత్తడం, ఘర్షణలు సంభవించడం జరిగి ఉండవచ్చుగానీ సామ్రాజ్య బాధ్యతలను వారు సమన్వయ సహకారాలతో నిర్వహించారు. చరిత్ర పాఠ్య గ్రంథాలను తిరిగి రాయడంలో మనం ఈ సత్యాన్ని ఏ మాత్రం ఉపేక్షించకూడదు. మతపరమైన దురభిప్రాయాలు చరిత్ర రచనను ప్రభావితం చేయకూడదు. అలా జరిగితే మన మహోన్నత గతాన్ని భావితరాలు వాస్తవికంగా తెలుసుకునే అవకాశాన్ని చెరిపేసినవారమవుతాం.

# నెహ్రూ మీద ఎందుకు ద్వేషం?

నిరాఘాటంగా సాగుతున్న ప్రయాణంలో ప్రతికూల పరిస్థితులు ఎదురైనప్పుడు, మానవ స్పందన సహజంగా రెండు రకాలుగా ఉంటుంది. తన గమనంలో ఏమన్నా పొరపాట్లు జరిగినందువల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయా అన్న ప్రశ్న వేసుకుని, ఆ పొరపాట్లను సరిదిద్దుకోవడం మొదటి రకం. అట్లా కాక, ఏ సమీక్షా లేకుండా, తన తీరుకు తానే జబ్బలు చరుచుకుని, చేస్తున్న తప్పులను మరింత ఉద్ధృతంగా చేస్తూ పోవడమే అవరోధాలను జయిస్తుందని అనుకోవడం రెండో రకం. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీ నడక రెండో పద్ధతిలోనే సాగుతున్నట్టుంది. ఎదురుగాలి మొదలయిందని, ఇప్పటి దాకా అనుసరిస్తున్న సామాజిక, రాజకీయ విధానాలకు ప్రజలలో విముఖత వ్యక్తం అవుతున్నదన్న గ్రహింపు బిజెపిలో కనిపిస్తున్నది కానీ, అందుకు జరగవలసిన దిద్దుబాటు విషయంలోనే ఆ పార్టీ తప్పులో కాలు వేస్తున్నది. ఏ విధానాలైతే అసంతృప్తికి కారణమవుతున్నాయో వాటినే మరింత బలంగా అమలు చేయాలన్నది బిజెపి తీరుగా కనిపిస్తున్నది. వాటిలో ఒకటి మత విభజన ఆధారిత విధానాలు. ఉమ్మడి పౌరస్మృతి మీద వేగం పెంచాలన్న నిర్ణయం ఆ కోవలోకే వస్తుంది. ప్రతిపక్ష ప్రభుత్వాలపై వేధింపు మరొకటి, తమిళనాడు మంత్రి అసందర్భపు అరెస్టు ఇందుకు ఉదాహరణ. గాంధీ, నెహ్రూల మీద సైద్ధాంతిక వ్యతిరేకతను పదే పదే ప్రకటించడం ఇంకొకటి. తాజాగా, శుక్రవారం నాడు న్యూఢిల్లీలోని నెహ్రూ మ్యూజియం పేరు మార్చడం అందుకు దృష్టాంతం. నెహ్రూ మ్యూజియం అండ్ లైబ్రరీ సొసైటీని, ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం అండ్ లైబ్రరీ సొసైటీగా మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. నెహ్రూ శిఖరాయమాన వ్యక్తిత్వం, ప్రతిష్ఠ చూసి నరేంద్రమోదీ ప్రభుత్వానికి కంటగింపుగా ఉన్నదని, అందుకే ఈ మార్పు అని కాంగ్రెస్ విమర్శిస్తున్నది. నెహ్రూ తప్ప తక్కిన ప్రధానులకు గౌరవం అక్కరలేదా, కాంగ్రెస్‌కే చెందిన లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిర, రాజీవ్, నరసింహారావు, మన్మోహన్ సింగ్.. వీరందరినీ కలుపుకుని ప్రధానమంత్రి సంగ్రహాలయ అని పెడితే తప్పేమిటి అని బిజెపి ఎదురు ప్రశ్నిస్తోంది. పూర్వ ప్రధానుల మీద గౌరవం లేనిది మోదీ ప్రభుత్వానికే, 2014 కంటె ముందు అంతా శూన్యమని చేసే వాదనల ప్రకారం అటల్ బిహారీ వాజపేయిని కూడా మీరు తీసిపారేస్తున్నట్టే కదా అని కాంగ్రెస్ మరో బాణం వేస్తుంది. ప్రశ్నలూ సమాధానాలూ ఏమైనా, ఇందులో కీలకం మాత్రం చరిత్ర మీద రెండు పక్షాల యుద్ధమే. ముఖ్యంగా ఆధునిక భారత చరిత్ర గురించిన రెండు కోవల పోరాటం ఇది. జవహర్‌లాల్ నెహ్రూ భారత జాతీయోద్యమంలోని ఉదారవాద, ప్రగతిశీల, ఆధునిక స్రవంతికి ప్రతినిధిగా గుర్తింపు పొందారు. గాంధీతో ఉన్న సాన్నిహిత్యం కానీ, ప్రపంచ, భారత చరిత్రలపై అధ్యయనం కానీ, నవ భారత గమనానికి అందించిన విశిష్టమైన మార్గం కానీ నెహ్రూకు సమకాలంలోను, తరువాతా కూడా గౌరవకారకాలుగా ఉన్నాయి. బహుశా, ఆ ప్రతిష్ఠే, ఆయన వంశీకులు దీర్ఘకాలం పాలకులుగా కొనసాగడానికి కారణమై ఉండవచ్చు. భారతీయ జనతాపార్టీ, దాని పూర్వ రూపాలతో సహా, విశ్వసించే రాజకీయ, సామాజిక వైఖరులు, గాంధీ-నెహ్రూ మార్గానికి భిన్నమైనవి. ఆర్థికం, విదేశాంగం వంటి అంశాలను పక్కన పెడితే, భారతీయ సమాజం అంతర్గతంగా మెలగవలసిన పద్ధతులు, వాటికి ప్రాతిపదికలుగా ఉండే విలువలు రెండు శిబిరాలలోను పరస్పర వ్యతిరేకమైనవి. ఈ ఘర్షణ 2014 తరువాత తీవ్రమైంది. తాము విశ్వసించే పద్ధతిలోకి భారతీయ సమాజాన్ని, పాలనా విధానాలను, గత వర్తమాన చరిత్రలను మార్చివేయడానికి బిజెపి ప్రభుత్వం శతవిధాల ప్రయత్నం చేస్తున్నది.

అందులో భాగమే, నెహ్రూ మ్యూజియం పేరు నుంచి నెహ్రూ పేరును తీసేయడం. వ్యక్తిగా నెహ్రూను, మోదీని ఎవరూ పోల్చి చర్చిస్తారని అనుకోలేము. అందరు భారత ప్రధానులలోను తనకే ఎక్కువ జనాదరణ ఉన్నదని, ఏవేవో సర్వేల ఆధారంతో, మోదీ గర్వపడతారేమో తప్ప, తాను నెహ్రూను మించిన మేధావినని కానీ, రాజనీతిజ్ఞుడినని కానీ భావిస్తారని అనుకోలేము. నెహ్రూ సామరస్య, లౌకిక విధానాలు మోదీకి నచ్చకపోయి ఉండవచ్చు, విభజనవాద, మెజారిటీవాద విధానాలకే మొగ్గు ఉండవచ్చు. అయితే, వ్యక్తిగతమూ తారతమ్య పరీక్షా కాని ఈ స్పర్థ దేని గురించి? నెహ్రూను తొలగించడం ద్వారా ఆధునిక భారత చరిత్రను పూర్తిగా పునర్ వ్యాఖ్యానించడం ఉద్దేశ్యం కావచ్చు. ఎంత బలహీనపడినా కాంగ్రెసే బిజెపికి ప్రధాన జాతీయ ప్రత్యర్థిగా ఉంటున్నది, కానీ, కాంగ్రెస్ నాయకులెవరూ మోదీకి తగ్గ బలశాలులుగా లేరు. అందుకని, గతంలోని మహా నాయకుడితో వర్తమానంలో యుద్ధం చేయడం కాంగ్రెస్‌ను మూలాల నుంచి అనాథను చేయడానికి ఉపయోగపడుతుందని భావించడం కావచ్చు. ఏదో మఠం వారు కానుకగా ఇచ్చిన చేతికర్రను మ్యూజియంలో పెట్టి అపచారం చేశారని చెబుతూ, ఏకంగా దాన్ని రాజదండం చేసి పార్లమెంటు నట్టింట్లో ప్రతిష్ఠింపజేశారు. నెహ్రూకూ నేటికీ నడుమ ఉన్న చరిత్రను అంతా మాయం చేయడం, నెహ్రూ చేసిన తప్పులను తాము సరిదిద్దుతున్నామని చెప్పడం సెంగోల్ ఉదంతం సాధించిన ఫలితం. పేర్ల తుడిచివేత, కాంగ్రెస్ వంశ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి, ఒక నాజూకు, ఆధునిక, విలాస నాయకుడికి లభిస్తున్న అప్రియ గౌరవాన్ని, ఒక కఠినమైన, సంప్రదాయ, జాతీయవాది ద్వారా దిద్దుబాటు చేయించడానికి ఉద్దేశించినది కావచ్చు.

## బోనకల్ గ్రామంలో వడదెబ్బతో వ్యక్తి మృతి

### నివాళులర్పించిన విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు



బోనకల్ జూన్ 18 ప్రజా పాలన ప్రతినిధి : మండల కేంద్రానికి చెందిన పారుపల్లి సత్యనారాయణ చారి(65) ఆదివారం వడదెబ్బతో మృతి చెందారు. మృతుడికి భార్య ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. మృతదేహాన్ని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు రావుట్ల సత్యనారాయణ, పంతంగి శ్రీనివాసరావు, రావుట్ల వెంకటాచారి, సందర్శించి, నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో సంఘ సభ్యులు రావుట్ల కోటా చారి ,రావుట్ల లక్ష్మాచారి, రావుట్ల హరి ,చిట్టూజు కృష్ణమాచారి రావుట్ల శివ తదితరులు ఉన్నారు.

## రాయపట్నం గ్రామంలో మంచినీళ్లు పండగ



మధిర రూరల్ జూన్ 18 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో రాయపట్నం గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో మంచినీళ్లు పండగ కార్యక్రమంలో భాగంగాతెలంగాణ ప్రభుత్వం కెసిఆర్ ప్రవేశపెట్టిన తెలంగాణ దశాబ్ది వేడుకల లో మిషన్ భగీరథ మంచినీళ్ల పండుగ సంధర్భంగా జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాల్లోఅత్యుత్తవంతమైన మంచినీటి పథకం గొప్ప విషయం అని గ్రామాల్లో ఎక్కడ చూసినా మిషన్ భగీరథ వాటర్ వాడుకుంటున్నారు ప్రజల్లో సంతోషకరంగా ఉందని మరియు ప్రతి ఇంటికి నల్ల బిగించింది యొక్క కెసిఆర్ ప్రభుత్వంలోనే జరిగినన్ని మరియురాయపట్నం గ్రామంలో ఎక్కువ శాతం సిసి రోడ్లు పారిశుద్ధ్యం పనులు జరిగినవని గతంలో ఎన్నడు లేని విధంగా మాన కెసిఆర్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనులు జరిగినవన్నీ చెప్పినారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నంద్రు సుశీల ఎంపీడీవో కార్యదర్శి కోట సునీత వార్డు నెంబర్లు రవి గోపి మండల కమిటీ పార్టీ అధ్యక్షులు రావూరు శీను మండల కమిటీ రెడ్డి మాజీ ఆత్మ కమిటీ రంగాశెట్టి కోటేశ్వరావు అప్పారావు గ నిదానపురం ఎంపీటీసీమిషన్ భగీరథ జిల్లా అధ్యక్షులు బాబురావు గ్రామ బి ఆర్ఎస్ నాయకులు పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వడ్డెర ఆత్మగౌరవ భవనాన్ని ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలి

### : వడ్డెర సంక్షేమ సంఘం నాయకురాలు రాజ్యలక్ష్మి



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి):వడ్డెర ఆత్మగౌరవ భవనాన్ని ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని, ఈ మేరకు మంత్రులు హరీష్ రావు, గంగుల కమలాకర్ ను కలిసి విజ్ఞప్తి చేశామని తెలిపారు వడ్డెర సంక్షేమ సంఘం నాయకురాలు రాజ్యలక్ష్మి. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వడ్డెర కులస్తులం చాలా వెనుకబడిన వారమని,బీసీ లకు పెద్ద పీట వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం వడ్డెర లకు కూడా ఆత్మ గౌరవ భవనాన్ని ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని పలు వడ్డెర సంఘాల నాయకులతో కలిసి మంత్రులకు విజ్ఞప్తి చేశామన్నారు. విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామని మంత్రులు తమకు హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి తో పాటు పలు వడ్డెర సంఘాల నాయకులు శివరాత్రి ఐలమళ్ళు,మారయ్యా, గుంజి సంతోష్,ఒ ఎస్ కె రాజు, వరికుప్పల వెంకటేష్. ఆలకుంట మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన సిపిఎం నాయకుల కృషి

ఆర్ వో బి. పై గుంతలను పరిశీలించిన ఆర్ అండ్ బి అధికారులు



బోనకల్ జూన్ 18 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలోని ఆర్ వో బి. పై రెండు పిల్లర్ల మధ్య ఏర్పడిన గుంతలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడి ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో బోనకల్ సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి తెల్లాకుల శ్రీనివాసరావు , నాయకులు మరమత్తులు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను డిమాండ్ చేయడం జరిగినది. ఆర్ అండ్ బి. అధికారులకు సిపిఎం బోనకల గ్రామ శాఖ కార్యదర్శి తెల్లాకుల శ్రీనివాసరావు చరవాణిలో సమస్యపై వివరించడం జరిగినది. శనివారం ఆర్ అండ్ బి అధికారులు స్థానిక ఎంపీడీవో బోడెపుడి వేణుమాధవ్, మాజీ జెడ్పిటిసి బానోతు కొండ తో కలిసి గుంతలను పరిశీలించి వెంటనే మరమ్మతులు చేపడతామని ఆర్ అండ్ బి అధికారులు హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే సిపిఎం పార్టీకి పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

### ప్రజా సంఘాల పోరాట వేదిక తుర్క యాంజాల్ మున్సిపల్ కమిటీ



ఇబ్రహీంపట్నం జూన్ తేదీ 18 ప్రజాపాలన ప్రతినిధి: ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ మన్నెగూడ ఎన్ఎస్ఆర్ నగర్ కాలనీలో ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా నాయకులు, సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు డి కిషన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందనీ అన్నారు ఈ రోజు ఎన్ఎస్ఆర్ నగర్ కాలనీలో సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని తెలుసుకోవడం కోసం సర్వే చేయడం జరిగింది.సర్వే సందర్భంగా అనేక మంది సొంత ఇండ్లు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అదేవిధంగా వృద్ధాప్య,వితంతు, వికలాంగ పింఛన్లతో పాటు రేషన్ కార్డులు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతుందన్నారనీ అన్నారు. రంగారెడ్డి జిల్లాలో ఇప్పటికే ప్రభుత్వం ప్రభుత్వ భూమిని అంతా కూడా హెచ్ఎండిఏ పేరుతో 17700 ఎకరాలను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అప్పనంగా అప్పజెప్పింది కానీ పేదవాడికి గుడు వేసుకోవడానికి 60 గజాల జాగా ఇవ్వమంటే పేదలపై లాఠీచారి చేస్తున్న పరిస్థితి అందరూ చూస్తున్నారు ఎన్ ఎస్ ఆర్ నగర్ కాలనీలో అనేక మందికి పింఛన్లు,రేషన్ కార్డులు రావడం లేదు అర్హులైన నిరుపేదలందరికీ వెంటనే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని అన్నారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈనెల 19న స్థానిక సమస్యల పరిష్కారం కోసం ఎమ్మార్వో కార్యాలయం ముందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామన్నారు, ఇప్పటికే తుర్కయంజాల్ మున్సిపల్ ప్రాంతంలోని ప్రజలు స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద ఇంటి జాగాల కోసం 4300 మంది వరకు అర్జీలు పెట్టుకున్నారు కానీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రావడం లేదన్నారు ప్రభుత్వం గనక పేదలకు ఇంటి జాగాలు ఇవ్వకపోతే సమీప భవిష్యత్తులో ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గుడిసెలు వేయటానికి కూడా పూనుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఆర్ నగర్ కార్యదర్శి కొండి గారి శంకర్ ఆశీర్వాదం, ఎం సత్యనారాయణ, బి శంకరయ్య, కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్ సిఐటియు ఎస్.ఎఫ్.ఐ నాయకులు డి.శ్రీదర్, సీఐటీయూ నాయకులు పెంటయ్య యాదగిరి లక్ష్మయ్య,ఎం.యాదయ్య, లింగం, సాయి, శంకరయ్య మధు, కృష్ణ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాకలయిక వాకర్స్ వారి ఆధ్వర్యంలో స్టేట్ ఐ టిడిపి జనరల్ సెక్రెటరీగా వేమూరి సునీల్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపిన కలయిక వాకర్స్



మధిర జూన్ 18 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో కలయిక వాకర్స్ వారి ఆధ్వర్యంలో స్టేట్ ఐ టీడీపీ జనరల్ సెక్రెటరీగా ఎన్నికైన గౌరవ సభ్యులు. తెలుగు దేశం నాయకులు. శ్రీ వేమూరి సునీల్ కుమార్ స్టేట్ ఐటీడీపీ జనరల్ సెక్రటరీ గా ఎన్నికైన సందర్భంగా కలయిక వాకర్స్ క్లబ్ శుభాకాంక్షలు తెలియ చేస్తూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తు లో మరింత ముందుకు వెళ్ళాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూఅలాగే మరో క్లబ్ సభ్యులు కన్నెధార చంద్రశేఖర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమం లో కలయిక వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ఇరుకుళ్ళ బాలకోటేశ్వరరావు, సభ్యులు టీవీ రెడ్డి, పరాంకుశం శ్రీనివాసరావు, వాసంశెట్టి కోటేశ్వరరావు, %తీష% కోటయ్య, కరెంట్ రెడ్డి, అప్పన లక్ష్మి నారాయణ, టైలర్ రమేష్, కేశవరావు, చెడే కోటేశ్వరరావు, నాళ్ల నారాయణ, టీవీ కోటేశ్వరరావు, నేరెళ్ల శ్రీను, కాజా శ్రీనివాసరావు, కేతేపల్లి శ్రీనివాసరావు, బండి వెంకటేశ్వర్లు, కుడుదుల వెంకన్న తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు.

## ఇల్లూరు గ్రామంలో కాంగ్రేస్ పార్టీ లో చేరిన పలు కుటుంబాలు



మధిర రూరల్ జూన్ 18 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో ఇల్లూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు పలు కుటుంబాలు చేరికలు జరిగాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం అని. పేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే అని తెలుసుకున్న మధిర మండలం ఇల్లూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన పలు కుటుంబాలు. ఇల్లూరు గ్రామంలో సొసైటీ డైరెక్టర్ పత్తెపరపు సంగయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుండి ఎన్నారై సైదులు వార్డ్ మెంబర్ షేక్ కాసింబి. షేక్ హుస్సేన్, షేక్ మస్తాన్ బి, షేక్ హుస్సేన్ బి, షేక్ నాగు పటాన్, జాన్ పటాన్, సైదా కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరికి తెలంగాణ రాష్ట్ర సీఎం లీడర్ లిమల్లు భట్టి విక్రమార్కలి సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి లిమల్లు నందిని విక్రమార్కలి మరియు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లిసూరం శెట్టి కిషోర్లి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారుఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు లిచావా వేణులి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లితూమాటి నవీన్ రెడ్డి.లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లిదారా బాలరాజు.లి బీసీ సెల్ మండల అధ్యక్షులు లిచిలువేరు బుచ్చిరామయ్యలి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లిఅద్దంకి రవికుమార్లి మధిర మున్సిపల్ కౌన్సిలర్ లికోనా ధని కుమార్లి . కిసాన్ సెల్ మండల అధ్యక్షులు లిదుంప వెంకటేశ్వర రెడ్డిలి ఎస్టీసెల్ మండల అధ్యక్షులు లిబాణావత్ రమణా నాయక్.లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు లిమువ్వా వెంకయ్య బాబు, కర్నాటి రామారావు, రొంపి మల్ల సర్పంచ్ మదర్ సాహెబ్, ఐలూరి సత్యనారాయణ రెడ్డి. ఎస్ కే బాజీ. పగిడిపల్లి దేవిడ్. ఆదిమూలం శ్రీనివాస్, కోట నాగరాజు, బోల్లెద్దు రాజేందర్, కోట దేవిడ్. కోటా చంటి, కోటా ఏసురత్నం గారపాటి రామయ్య, కోట జమలయ్య, కోట నాగేశ్వరరావులి తదితరులు పాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పూర్వ వైభవంతెచ్చేందుకు టీటీడీపీ కమిటీ



మధిర జూన్ 18 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శులుగా సీనియర్ అడ్వొకేట్, మధిర బార్ అసోసియేషన్ పూర్వపు అధ్యక్షులు లినంబూరు జనార్ధనరావుఖమ్మం పట్టణానికి చెందిన సీనియర్ అడ్వొకేట్, ఖమ్మం పట్టణ టి.డిపి. మాజీ కన్వీనర్ మల్లెంపాటి అప్పారావులి నియమితులయ్యారు. ఈ మేరకు లితెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్లి శనివారం ఉత్తర్వులు జారీచేసారు. వీరి నియామకం పట్ల మరియు ఇటీవల హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయం, యన్.టి.ఆర్. ట్రస్ట్ భవన్ లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శిగా ప్రమాణస్వీకారం చేసిన మధిరకు చెందిన శ్రీమతి లిమేడేపల్లి రాణిలి కి, మరియు పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షునిగా ప్రమాణస్వీకారం చేసిన ఎరుపాలెంకు చెందిన శ్రీ లిదోమందుల సామేలులి కి, తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మధిర నియోజకవర్గ లికన్వీనర్ డా.రామనాథంలి అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేసారు. తన నియామకంపట్ల నంబూరు జనార్ధనరావు పార్టీ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ కి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నంబూరు జనార్ధనరావుకు, ఇటీవల పార్టీ ఐ.టి.డి.పి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన లివేమూరి సునీల్లి కు డాక్టర్ రామనాథం పూలమాల, శాలువతో సత్కరించారు. స్వీట్లు పంచారు. కార్యక్రమంలో మధిర పట్టణ కన్వీనర్ మల్లాది హనుమంతరావు, కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, సీనియర్ లాయర్లు కట్టా పూర్ణచంద్రరావు, నెల్లూరు రవి, మేడా వెంకటేశ్వరరావు, ఖలీమ్ యితర నాయకులు పాల్గొన్నారు.

## పారే నీరే..ప్రజారోగ్యానికి మేలు



ఎర్రుపాలెం జూన్ 18 (ప్రజా పాలన ప్రతినిధి):రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ సమీపమున మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నందు మంచినీళ్ల పండగ కార్యక్రమాన్ని ఆదివారం తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండ బాల కోటేశ్వరావు మరియు చావా రామకృష్ణ,మండల ఎంపీపీ దేవరకొండ శిరీష ,స్థానిక సర్పంచ్ మొగిలి అప్పారావు, వైఎస్ ఎంపిపి సురనేని రామకృష్ణారావు, ఎంపీటీసీ షేక్ మస్తాన్ వలి, పార్టీ అధ్యక్షులు పంబిసాంబశివరావు, సమక్షంలో కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండబాల.కోటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం శుద్ధిచేసిన నీళ్లను 54 వేల కిలోమీటర్లు మేర పైపులైన్ ద్వారా మిషన్ జలమును జనులకు అందిస్తున్నటువంటి ఏకైక రాష్ట్రం భారత దేశంలో మొత్తం మీద కూడా ఒక్క తెలంగాణ రాష్ట్రమని అది రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఘనతని కొనియాడారు.ఒకప్పుడు బోర్లు, బావులు, చేతి పంపులు నీటిని త్రాగడం వల్ల అనేక అనారోగ్యాల బారిన పడిన సందర్భాలు అనేకమని అన్నారు. ఆ కష్టాలను చూసిన కెసిఆర్ మిషన్ భగీరథ ద్వారా మహిళలకు అలాంటి కష్టాలు రా వద్దని సదుద్దేశంతో ,శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయడం జరిగిందని అన్నారు. పారే జలం తాగితే ఎంతో ఆరోగ్య కరిమని అలనాటి జ్ఞాపకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో శ్రీనివాసరావు ,ఈఓఆర్డి నరసింహారావు మరియు స్థానిక ఎస్సై సురేష్ ఎంపీటీసీ సంక్రాంతి కృష్ణారావు ఎంపీటీసీ యస్ కిషోర్ బాబు, కో ఆప్షన్ సభ్యులు షేక్ బాబూషా ,యువజన అధ్యక్షులు కొండేపాటి సాంబశివరావు, కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి, మహిళా మండల అధ్యక్షులు పులి శిరీష, పంచాయతి సెక్రటరీ నాగేశ్వరావు ,అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఆర్డబ్ల్యూఎస్ వర్కర్లు ,టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నం రాము ,కార్యదర్శి షేక్ హుస్సేన్ మినవోలు సొసైటీ చైర్మన్ కుడుముల మధుసూదన్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ పాలచెట్టి తిరుపతిరావు, భీమవరం శాఖ అధ్యక్షులు చినబాబు, మండల రైతు కమిటీ నాయకులు కత్తి రవి, మండల కమిటీ సభ్యులు దేవరకొండ రవి, దేవరకొండ చిరంజీవి ,ప్రకాష్ ,పులి నాగయ్య ,ప్రభాకర్ రావు, పెగళ్లపాడు గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటరత్నం, తదితరు నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా ఈ సందర్భంగా మిషన్ భగీరథ వాటర్ సప్లై వర్కర్స్ కి చిరు సన్మానం చేసి వారికి ప్రోత్సహ బహుమతులను కొండబాల కోటేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు.

## అనారోగ్యానికి గురైన మహిళకు పోలీసులు చేయూత..



తల్లాడ, జూన్18 (ప్రజా పాలన): ఆనారోగ్యానికి గురైన నిరుపేద వితంతు మహిళకు ఆర్థిక సహాయమందించి పోలీసు కానిస్టేబుళ్ళు దాతృత్వాన్ని చాటుకున్నారు. అపదలో ఉన్నవారికి తరుచూ తమవంతు సహాయాన్ని అందించడంలో తల్లాడ మండలం మల్లవరం గ్రామానికి చెందిన కానిస్టేబుళ్ళు ముందుంటున్నారు.మల్లవరం గ్రామానికి చెందిన వితంతు మహిళ ఉడల ఆదిలక్ష్మి నరాల సంబంధిత వ్యాధితో ఆనారోగ్యానికి గురైంది.కూలీ పనులకు వెళ్లి కుటుంబాన్ని పోషించే ఆదిలక్ష్మి ఆకస్మాత్తుగా ఆనారోగ్యానికి గురై ఖరీదైన చికిత్స పొందాల్సి వచ్చింది.దీంతో సరైన ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడటంతో గమనించిన స్థానిక పోలీసు కానిస్టేబుళ్లు తమవంతు సహాయమందించేందుకు ముందుకు వచ్చారు. ఈమేరకు ఆదివారం రూ.40వేలు నగదును ఆదిలక్ష్మికి కానిస్టేబుళ్లు అందజేశారు.

## వంగపల్లి పుట్టినరోజున పండ్ల పంపిణీ



చేవెళ్ల జూన్ 18 (ప్రజాపాలన): మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు. ఆయన పుట్టినరోజును పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. మాదిగ రిజర్వేషన్ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న రాష్ట్ర నాయకులు వంగపల్లి శ్రీనివాస్ 42 జన్మదిన వేడుకలను ప్రభుత్వ ఆసుపత్రిలో పేషంట్లతో పంచుకోవడం గర్వకానంగా ఉందని రాష్ట్ర విద్యార్థి సమైక్య ఉప అధ్యక్షులు నర్సని రమేష్ అన్నారు. మాదిగ జాతి కోసం పోరాటం చేస్తున్న వంగపల్లి శ్రీనివాస్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. జాతి కోసం అహర్నిశలు శ్రమిస్తూ... వెనుతిరుగని నేతలతో జాతి కోసం పనిచేస్తూ కలిసి నడవడం గర్వకారణం అన్నారు. ఇకపై ఎలాంటి పిలుపునిచ్చిన ఆయన అడుగుజాడల్లో నడుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ మండల అధ్యక్షులు బాలయ్య మనోహర్ చంటి అరుణ్ శ్రీనివాస్ రాజుతదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు

## మిషన్ భగీరథ ఒక విప్లవం దేశానికి ఆదర్శం

## నాడు నీళ్ల కోసం బావుల కాడ పడిగాపులు

## నేడు ఇంటి ఇంటికి త్రాగు నీరు

## మిషన్ భగీరథ నీళ్లు ఆరోగ్యానికి శ్రేయస్కరం

## ఎమ్మెల్యే కాలె యాదయ్య








చేవెళ్ల జూన్ 18 (ప్రజాపాలన): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం దశాబ్ది ఉత్సవాలల్లో భాగంగా చేవెళ్ళ గ్రామపంచాయతీ ఆవరణలో "మంచినీటి పండుగ" జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నాడు మంచి నీటి కోసం పల్లె ప్రజలు పరిగడుపున పడిగాపులు కాశారని నేడు ప్రతి ఇంటికి ప్రతి పల్లెకు మిషన్ భగీరథుడు చల్లని నీళ్లతో పల్లె జనం గొంతు తడుస్తుందన్నారు. వేసవి వచ్చిందంటే మంచినీళ్ల కోసం ప్రభుత్వం లక్షలు వెచ్చించి బోర్లు వేసినచుక్కనీరు వచ్చే పరిస్థితి లేదన్నారు. మిషన్ భగీరథ అంకురార్పణ అనంతరం పల్లె ప్రజల కష్టాలు తీరాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు మిషన్ భగీరథ మానస పుత్రిక అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో కెసిఆర్ సీఎం కాకముందే మంచినీరు అందించారన్నారు. మిషన్ భగీరథ నీరు కృష్ణ నది మహాబలేశ్వరం శ్రీశైలం అంతర్గంగా నుండి తన్ను కొని వస్తున్న నీరు అన్నారు. ఈ నీటిని సెక్రటేరియట్ సీఎం క్యాంపు కార్యాలయాల్లో కూడా త్రాగుతున్నారన్నారు. అమెరికను మైమరిపించే రీతిలో హైదరాబాద్ మహా నగరంలో స్కై వేలు ఫ్లైఓవర్లు నిర్మించారన్నారు. తెలంగాణలో కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం కాపీ కొట్టి "హార్ గర్ కు స్వచ్ఛ జెల్ " ప్రవేశ పెడుతుందన్నారు. రైతు బీమా పథకం ద్వారా చనిపోయిన రైతు దినవారం కాక ముందే భీమ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మల్గారి విజయలక్ష్మి రమణ రెడ్డి, జడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, స్థానిక సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి చేవెళ్ల వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మండల బిఎస్ ఎస్ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్ ఎంపీటీసీ గుండాల రాములు, మండల ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు బక్క రెడ్డి రవీందర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నాగార్జున రెడ్డి, అల్లవాడ సర్పంచ్ ఎంపిటిసి సత్యనారాయణ చారి పామేన సర్పంచ్ మల్లారెడ్డి అంతారం సర్పంచ్ సులోచన అంజయ్య గౌడ్ దేవరంపల్లి సర్పంచ్ నరహరి రెడ్డి విజయలక్ష్మి నరసింహులు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గుడిపల్లి రవికాంత్ రెడ్డి బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు తోట చంద్రశేఖర్ మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ గౌడ్ బిఆర్ఎస్ వి నియోజకవర్గ అధ్యక్షులు అత్తేలి రాఘవేందర్ రెడ్డి చేవెళ్ల పట్టణ అధ్యక్షుడు జుకన్నగారి జైపాల్ రెడ్డిప్రభుత్వ అధికారులు దశాబ్ది ఉత్సవాల నియోజకవర్గ కోఆర్డినేటర్ వేణుమాధవరావు తాసిల్దార్ శ్రీనివాసులు ఎంపీడీవో రాజ్ కుమార్ ఎంపీఓ విఠలేశ్వర్ జి వ్యవసాయ అధికారి తులసి మిషన్ భగీరథ ఏఈ గీత ఉప తాసిల్దార్ రాజశేఖర్ ఆర్ ఐ రాజేష్, ఘని చెంద్రశేఖర్ ఫయాజ్ బి ర్ స్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శంకరపట్నం వాసికి నటరత్న ఎన్టీఆర్ అవార్డ్



శంకరపట్నం జూన్ 18 ప్రజాపాలన వైఎన్టీర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ బంజారాహిల్స్ లోని జింఖానా క్లబ్ లో కలయిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి కవితల పోటీల్లో కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన గాయకుడు, కవి, పెందోట సనత్ జయసూర్య ప్రఖ్యాత సినీ నటుడు నటకిరీటి డా. రాజేంద్రప్రసాద్ చేతులమీదుగా నటరత్న ఎన్టీఆర్ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్కం టాక్స్ కమిషనర్ ఐఆర్ఎస్ లవుడియా జీవన్ లాల్ , మాజీ కేంద్ర హోం శాఖ కార్యదర్శి పద్మభూషణ్ పద్మనాభయ్యా, ప్రముఖ గజల్ గాయకుడు గజల్ శ్రీనివాస్ , కలయిక ఫౌండేషన్ చైర్మన్ చేరాల నారాయణ, కో-ఆర్డినేటర్ కళ్యాణం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## మంచినీళ్ల పండుగ



కరీంనగర్ : సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చందా శ్రీనివాస్ ఆధ్వర్యంలో మిషన్ భగీరథ మంచినీళ్ల పండుగ కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ లో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మిషన్ భగీరథ మంచినీళ్ల పండుగ సర్పంచ్ చంద్ర శ్రీనివాస్ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు చంద శ్రీనివాస్ మాట్లాడుతూ ఆనాడు అపారం భగీరథుడు గంగమ్మ తల్లిని నేలకు తీసుకు వచ్చిన భగీరథుడు ఈనాడు సీఎం కేసీఆర్ అపార భగీరథుడు అయినా సీఎం కేసీఆర్ మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటింటికి ప్రతి కడప గడపకు మిషిన్ భగీరథ ద్వారా నీళ్లను ప్రజలకు అందజేయడమే లక్ష్యంగా భావించి ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా మంచినీళ్లను నల్లాల ద్వారా ప్రతి ఇంటింటికి పంపించిన అపారం భగీరథుడు సీఎం కేసీఆర్ అని అన్నారు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు రైతు బంధు రైతు బీమా షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి వికలాంగుల పింఛన్ వితంతు పింఛన్ వృద్ధాప్య పింఛన్ ఇలా ఎన్నో అనేక పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్ కి దక్కుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చంద శ్రీనివాస్ . ఉప సర్పంచ్ లక్ష్మి హరీష్. ఎంపీటీసీ తొంట ఓదెలు. ఏ ఈ అనిల్ . వార్డ్ మెంబర్ బోనగిరి అనిల్. పంచాయతీ సెక్రెటరీ అనిల్.శ్రీనివాస్. ఈజీఎస్ సమ్మయ్య. సి ఏ జ్యోతి. మహిళా సంఘం అధ్యక్షురాలు జంపాల అంజలి. భాగ్య లక్ష్మి. సరూప.పద్మ. సైదాపూర్ గ్రామ ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ

### రాష్ట్ర ఎంపీపీ ల పోరం అధ్యక్షులు సారాబుడ్ల ప్రభాకర్ రెడ్డి



సైదాపూర్/ ప్రజాపాలన :తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ జిల్లాలోని ఏకైక గిరిజన లంబాడి నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటైనసైదాపూర్ మండలంలోని రాయికల్ తండ గ్రామానికి నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేసిన ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి తో సర్పంచ్ బర్మావత్ అక్షయ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ నికోలస్ ఉన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గిరిజన గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనులకు ఎనిమిది శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అభివృద్ధి కోసం రెండు కోట్ల రూపాయలతో రహదారి మంజూరు చేసి 30 లక్షలు ఉపాధి హామీ నిధులతో రాయికల్ తండ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పరిచిన ఘనత నిధులు మంజూరు చేసిన శాసనసభ్యులు సతీష్ కుమార్ కి గ్రామస్తులతో పాటు ఎంపీపీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి స్థానిక సర్పంచ్ బర్మావత్ అక్షయ శ్రీనివాస్ ఎమ్మార్వో బావు సింగ్ ఎంపీడీవో ఆర్ పద్మావతి ఎంపిఓ సురేందర్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోమరపు రాజయ్య స్థానిక నాయకులు గుగులోతు లక్ష్మి బర్మావత్ శంకర్ నాయక్ బాదావత్ భాస్కర్ నాయక్ గుగులోత్ తిరుపతి బానోతు రమేష్ బార్మవత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్లంపై పట్టు సాధించాలి


### సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్



సైదాపూర్ జూన్ 17 ప్రజా పాలన : సైదాపూర్- గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థిని విద్యార్థులు ఆంగ్లం సబ్జెక్టు పై పట్టు సాధించాలని సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మ%శీ%డ్ల భాస్కర్ అన్నారు. సైదాపూర్ మండలంలోని ఆకునూరు గ్రామంలో ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ఆంగ్లంలో 10 జీపీఏ సాధించిన ఇద్దరు విద్యార్థులు కుతాటి పూజ శ్రీ.కదారి తనయ్ లకు. ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ అనురాధ చేతుల మీదుగా ఆంగ్ల డిక్షనరీలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు అనంతరం హన్మ%శీ%డ్ల భాస్కర్ మాట్లాడుతూ తాను బోధించిన ఇంగ్లీష్ సబ్జెక్టులో ఇద్దరు విద్యార్థులకు 10 జీపీఏ రావడం సంతోషకరమన్నారు ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన ఇంగ్లీష్ మీడియం విద్యా బోధన నిర్వహిస్తున్నారని నిరుపేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ప్రభుత్వ ఆదేశాలతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతోపాటు క్రీడలను కూడా ప్రోత్సహిస్తున్నారని అన్నారు క్రమశిక్షణతో ఇష్టపడి విద్యనభ్యసిస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని విద్యార్థులకు సూచించారు ప్రతి సంవత్సరం 10వ తరగతిలో ఆంగ్లంలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా ఇంగ్లీష్ డిక్షనరీలను అందజేస్తున్నట్లు తెలిపారు ప్రస్తుత పదవ తరగతి విద్యార్థులు ఆంగ్లంతో పాటు అన్ని సబ్జెక్టులలో 10 జీపీఏ సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ అనురాధ ఉపాధ్యాయులు బైరి సుధాకర్.గోదారి సమ్మయ్య గూడూరి రవీందర్ రెడ్డి.కోట సమ్మయ్య.శాంత కుమార్. పి ఈ టి రాజు రాజకుమార్. విజయ్ కుమార్.స్వర్ణలత. అంబు. రామలక్ష్మి. విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు సకాలంలో అందించాలి

### సింగిల్ విండో మాజీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు



సైదాపూర్ /ప్రజాపాలన : గడవు తక్కువగా ఉందంటూ బీసీ కులాల లబ్ధిదారుల ఆందోళనతాసిల్దార్ ఆఫీస్ ముందు మీ సేవల వద్ద పడిగాపులు కాస్తున్న బీసీ కులాల కులము, మరి ఆదాయం, సర్టిఫికెట్లు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు కుల వృత్తులకు లక్ష రూపాయల సాయం పథకానికి ప్రభుత్వం మంగళవారం రోజు నుంచి దరఖాస్తులు స్వీకరన ప్రారంభించింది, జూన్ 6 నుండి 20వ తేదీ వరకు వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు స్వీకరించనున్నారు ఇప్పటికే 10 రోజులు గడిచింది కేవలం 4 రోజుల సమయం మాత్రమే ఉంది ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ముఖ్యంగా అవసరమైన పత్రాలు కుల, ఆదాయ, ధ్రువీకరణ పత్రాలు కాగా అవి లేకపోవడంతో ఆశావాహులు మీ సేవల చుట్టూ జనం బారులు తీరారు,దరఖాస్తు చేయుటకు సమయం తక్కువ ఉంది కనుక రెవెన్యూ అధికారులు ఆలస్యం చేయకుండా, కుల,ఆధాయ ధ్రువీకరణ పత్రాలు సకాలంలో అందించాలని లబ్ధిదారులు కోరుతున్నారు

## గ్రామాన్ని మండలంలో మొదటి స్థానంలో నిలబెట్టిన ఆళ్లపాడు సర్పంచ్ కు అవార్డు అందజేత

### అవార్డు అందజేసిన జడ్పీ చైర్మన్, వైరా ఎమ్మెల్యే, డిసిసిబి చైర్మన్, జిల్లా అసిస్టెంట్ కలెక్టర్




బోనకల్ ,జూన్ 18 ప్రజా పాలన ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తనికెళ్ల లో జరిగిన మంచినీళ్ల పండుగ 2023 మిషన్ భగీరథ విభాగంలో మండలంలోనే అత్యధిక టాప్ కనెక్షన్స్, నిరంతరం మిషన్ భగీరథ వాటర్ ని నడుపుతు ఆళ్లపాడు గ్రామాన్ని బోనకల్ మండలంలోనే మొదటి స్థానంలో నిలబెట్టిన సర్పంచ్ మర్రి తిరుపతిరావు ను జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు వైర ఎమ్మెల్యే రాముల నాయక్, డిసిసిబి చైర్మన్ కూరకుల నాగభూషణం, అస్టంటు కలెక్టర్ స్నేహ లత చేతుల మీదుగా అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ గ్రామాన్ని మండలంలోనే మొదటి స్థానంలో నిలబెట్టిన సర్పంచ్ మర్రి తిరుపతిరావు కృషిని, చొరవని అభినందించి ప్రసంశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల యం పి పి కంకణాల సౌభాగ్యం,వివిధ మండలాల. ఎం. పి. పి లు, జెడీపీటీసీలు, సర్పంచ్ లు, మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

## అంతారం గ్రామంలో మంచినీళ్ల పండుగ








షాబాద్: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా షాబాద్ మండల్ అంతారం గ్రామంలో మిషన్ భగీరథ ప్రాజెక్టు ఆవరణంలో మంచినీళ్ల పండగ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాలే యాదయ్య రావడం జరిగింది అనంతరం అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు అందరూ కలిసి నీటి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. లిఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ జీవరాశులన్నింటికీ మూలాధారం నీరు ఆ నీరే లేకపోతే ఈ భూమిపైన ఏ జీవరాశి అయినా బతకడం కష్టం తెలంగాణ రాకముందు నీటి కొరత అధికంగా ఉండేది ఎన్నో కష్టాలు పడేవారు ఆడపడుచులు అయితే కాలినడకన ఎంతో దూరం నుంచి కడవలు నెత్తిన ఎత్తుకొని నీళ్లు మోసేవారు మార్చ్ ఏప్రిల్ మే నెలలో అయితే ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపేవారు కరెంటు ఉంటే నీరు ఉండేది కాదు నీరు ఉంటే కరెంటు ఉండేది కాదు నీళ్ల కోసం తీవ్ర ఇబ్బందులు పడేవారు బావుల్లో ఊటల దగ్గర గుంతలు చేసుకొని గ్లాసులతో బిందెలు నింపుకొని ఇంటికి వచ్చేవారు ముఖ్యంగా అధికారులకు ప్రజాప్రతినిధులకు నీటి గొడవలే వినిపించేవి తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ మిషన్ కాకతీయ ద్వారా ఎన్నో వేల చెరువులను తవ్వించి మళ్లీ జెలకల ఉట్టిపడేలా చేశారు అని అన్నారు అదేవిధంగా మిషన్ భగీరథ ద్వారా కృష్ణా గోదావరి జలాలను మారుమూల గ్రామాలకు సైతం తీసుకోవచ్చి ఇంటింటికి నల్లాల ద్వారా నీటిని అందించారు ఇలాంటి గొప్ప కార్యం చేసినందుకు సీఎం కేసీఆర్ కు ముచ్చటగా మూడోసారి అవకాశం ఇచ్చి ఎన్నో గొప్ప గొప్ప కార్యాలను సాధించడానికి మన భవిష్యత్తును ఇంకా మెరుగుపరుచుకునేలా చేసేటందుకు మళ్లీ కెసిఆర్ నే సీఎం చేయాలని అన్నారులి లిబిబిఈ కార్యక్రమంలో షాబాద్ ఎంపీపీ ప్రశాంతి మహేందర్ రెడ్డి శంకర్పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి శంకర్పల్లి జడ్పిటిసి గోవిందమ్మ గోపాల్ రెడ్డి శంకర్పల్లి ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు గోపాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ శేఖర్ రెడ్డి షాబాద్ ఎంపీడీవో అనురాధ ఎమ్మార్వో సైదులు గౌడ్ సీఐ గురువయ్య గౌడ్ ఎస్సై మహేశ్వర్ రెడ్డి ఆర్డీవో ఏఈలు అంతారం సర్పంచ్ యాదమ్మ జంగయ్య వివిధ గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బైకు ఆటో ఢీ...: వ్యక్తికి తీవ్ర గాయాలు



శంకరపట్నం జూన్ 18 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామ శివారు మత్స్య గిరింద్ర స్వామి గుట్ట వద్ద ప్రధాన రహదారిపై బైకు ఆటో ఢీకొనగా ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. హుజూరాబాద్ మండలం కందుగుల గ్రామానికి చెందిన రహీంకు, సంపత్ లు ఇద్దరు ఆదివారం బైక్ పై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన ఆటో ఢీకొనగా సంపత్ కు స్వల్ప గాయాలవగ రహీంకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది ప్రధమ చికిత్స అందిస్తూ ఆసుపత్రికి తరలించారు.

## శాలివాహన పవర్ ప్లాంట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మంచిర్యాల టౌన్, జూన్ 18, ప్రజాపాలన: శాలివాహన పవర్ ప్లాంట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆదివారం హైదరాబాదులోని శాలివాహన పవర్ ప్లాంట్ హెడ్ ఆఫీస్ వెళ్లి యాజమాన్యంతో చర్చలు జరిపిన కార్మిక సంఘం నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాలివాహన పవర్ ప్లాంట్ పవర్ పర్చేస్ అగ్రిమెంట్ ముగిసిందని గత సంవత్సరం డిసెంబర్ 6వ తేదీన పవర్ ప్లాంట్ మూసివేయడం జరిగిందని అన్నారు. అప్పటినుండి కార్మిక చట్టం ప్రకారం కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ వేతనాలు బోనస్ లు చెల్లించలేదని మధ్యంతరంగా పవర్ ప్లాంట్ మూసివేసినందు వల్ల కార్మికులు ఉపాధిని కోల్పోయారు. వెంటనే యాజమాన్యం నష్టపరిహారం చెల్లించి కార్మికులకు ఉపాధి కల్పించాలని వారి తో చర్చించడం యాజమాన్యం సానుకూలంగా స్పందించి కార్మికుల సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని తెలియజేయడం తో కార్మిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు కుంటాల శంకర్ జి ప్రకాష్ ఎడ్ల శ్రీనివాస్ జనరల్ సెక్రెటరీ ఎన్.సత్యనారాయణ ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్ ఆసరి రాజయ్య, ఆర్ తిరుపతి పి. సత్యం ఈసారపు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ లేఔట్‌పై చర్యలు తీసుకోవాలి

**బహుజన సమాజ్ పార్టీ**
**మహిళా జోనల్ కన్వీనర్ మద్దెల భవాని**



మంచిర్యాల బ్యూరో, జూన్ 18, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం వెంకటాపూర్ గ్రామపంచాయతీ లేమూరు శివారు లోని బటర్ ఫ్లై ఎస్టేట్స్ అండ్ రిసార్ట్స్ పేరుతో నెలకొల్పిన అక్రమ లేఔట్ పై చర్యలు తీసుకోవాలి అని బహుజన సమాజ్ పార్టీ మహిళా జోనల్ కన్వీనర్ మద్దెల భవాని మరియు మాజీ జిల్లా అధ్యక్షులు జాగిరి రాజేష్ లు డిమాండ్ చేశారు, ఆదివారం మీడియాతో వారు మాట్లాడారు. ఈ యొక్క అక్రమ వెంచర్కు ఎలాంటి అనుమతులు లేకుండా సుమారు 100 ఎకరాలలో చుట్టూ మామిడి తోటల మధ్యలో ప్రతి ఆదివారం రియల్ ఎస్టేట్ వ్యాపారులతో రియల్ ఏజెంట్లు కుమ్మక్కయి మామిడి తోటలోకి ప్రజలను ఆహ్వానించి తమ మోసపూరిత మాటలతో నమ్మబలికి వారికి విందులు వినోదాలు ఏర్పాటు చేసి కోట్ల రూపాయలు దండుకుంటున్నారు, ఈ తతంగమంతా అధికార పార్టీ ఎమ్మెల్యే ,జెడ్పిటిసిలు, సర్పంచుల ,అండదండలతో జరుగుతుందని ఆరోపించారు. ఈ యొక్క వెంచర్ డిటిసిపి లేఅవుట్ అప్రూవల్ అని దీనికి నాల కన్వర్షన్,హార్స్ రైడింగ్ ఫంక్షన్ హాల్ షూటింగ్ స్పాట్ ఫిలిం సిటీ డెవలప్మెంట్ స్విమ్మింగ్ పూల్ టెంపుల్ ఆహ్లాదకరమైన పెద్ద పార్కులు ఇవన్నీ ఉన్నాయని మార్కెటింగ్ చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు, కానీ ఏజెంట్లు చెప్పినట్టుగా అక్కడికి వెళ్లి చూస్తే మాత్రం ఇవి ఏమి కనబడవని తెలిపారు. ఇప్పటికైనా ప్రజలు రియల్ ఎస్టేట్ వ్యాపారులు , ఏజెంట్లు కలిసి చేస్తున్న మోసాలను గమనించి శ్రీ వనం రిసార్ట్స్ లో ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోవద్దని ప్రజలకు బహుజన సమాజ్ పార్టీ జిల్లా కమిటీగా తెలియజేశారు. ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా మహిళా కన్వీనర్ బొడ్డు వినోద జిల్లా ఉపాధ్యక్షులు నల్ల సందీప్ రెడ్డి మందమర్రి మండల మహిళ కన్వీనర్ ఆసంపల్లి రమ బత్తుల సరిత సిద్దు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## శంకరపట్నంలో ఘనంగా మంచినీళ్ల పండుగ



శంకరపట్నం జూన్ 18 ప్రజాపాలన రిపోర్టర్: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శంకరపట్నం మండల కేంద్రంలో ఇంచార్జ్ ఎంపీడీవో కాజా బషీరుద్దీన్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం వెనకాలగల మంచినీటి ట్యాంక్ నుండి ర్యాలీగా వెళ్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మిషన్ భగీరథ-మంచినీళ్ల పండగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో , గ్రామీణ నీటిపారుదల శాఖ ఏఈ బి.మొగిలి, ఉపసర్పంచ్ గజ్జల్లి హనుమంతు, వార్డు సభ్యులు, కో-ఆప్షన్ నెంబర్ గుర్రం రామస్వామి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో సర్పంచ్, కార్యదర్శుల ఆద్వర్యంలో ఈ మిషన్ భగీరథ-మంచినీళ్ల పండగ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీవో తెలియజేశారు.

## ఆధారాలతో మేము రెడీ నీవు రెడీ ఉన్నావా ఆధారాలతో తుర్కయంజాల్ చౌరస్తాకు చర్చకు సిద్ధం మీరు సిద్ధమా..? డీసీసీ వైస్ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య.



ఇబ్రహీంపట్నం జూన్ తేదీ 18 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని తుర్కయంజాల్ మున్సిపాలిటీ మాసాబ్ చెరువు విషయంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మీద అవాకు, చివాకులతో మాజీ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అనుచిత వాక్యాలు చేయడం తీవ్రంగా ఖండించారు డిసిసి వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధికి నిరోధకుడిగా పేరొందితే గత మూడు పర్యాయాల నుండి ప్రజలు ఎలా గెలిపించారని అన్నారు. ఇబ్రహీంపట్నం అభివృద్ధి పదంలో నడవడానికి మంచి రెడ్డి కిషన్ రెడ్డి ఎంతో కృషి చేశారని , ఇబ్రహీంపట్నం హైదరాబాదుకు ఆనుకొని ఉన్నందున తుర్కయంజాల్ మున్సిపల్ లో మూడు కోట్లతో ఇంజాపూర్ లో బ్రిడ్జ్ చేయడం జరుగుతుందన్నారు. మునగనూరులో అభివృద్ధి కనిపించడం లేదా, అభివృద్ధి చేసిన అన రూపాయలతో లెక్క చూపిస్తాం మీ కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఉన్నారు కదా ఆయన నిధుల నుండి ఒక్క రూపాయి అయినా తుర్కయంజాల్ మున్సిపాలిటీకి ఎంపీ నిధులు చెల్లలేదని, మీకు చాతనైతే ఎంపీ నిధుల నుండి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసి చూపించండి కానీ, ఎమ్మెల్యే మీద అనవసరమైన మాటలు వ్యక్తిగతంగా మాట్లాడొద్దని అభివృద్ధి విషయంలో మాట్లాడానికి తుర్కయంజాల్ చౌరస్తాకు డెబిట్ పెట్టి మాట్లాడుకుందాం. బి ఆర్ ఎస్ కౌన్సిలర్లను, మీ ఆరు మంది కౌన్సిలర్లను తీసుకొని తుర్కయంజాల్ చౌరస్తాకు రండి ఎమ్మెల్యే కాదు మా కౌన్సిల్ మీకు సరిపోతాం. ఆరు కోట్లతో పట్టణ ప్రగతి కార్యక్రమం చేపడితే రాని చైర్మన్, కౌన్సిలర్లు ఇప్పుడు మాట్లాడుతున్నారని అన్నారు. పేదల భూమిని మల్ రెడ్డి రంగారెడ్డి లాక్కుంటే ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి వారికి 400 గజాల స్థలాన్ని వాళ్ళ పట్టాలనుఇచ్చిన ఘనత మంచిరెడ్డి కిషన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఎక్కడ ఏ మీటింగ్ జరిగినా వాడు వీడు అనే పదాలను సంభవిస్తున్నావు వ్యక్తిగతంగా మాట్లాడాలంటే ఎవరికైనా మాటలు వస్తాయి రాజకీయంగా విమర్శించాలి కానీ ఇలా వ్యక్తిగతంగా సంబోధించడం తగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు వేముల అమరేందర్ రెడ్డి, కౌన్సిలర్లువేముల స్వాతి అమరేందర్ రెడ్డి, బి ఆర్ఎస్ కౌన్సిలర్స్ , కళ్యాణ్ నాయక్, మున్సిపల్ కార్యదర్శులు, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, జూన్ 18, ప్రజాపాలన : ప్రతి ఇంటికి సిద్ధమైన త్రాగునీరు అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట ప్రాంతంలో నిర్వహించిన మంచినీళ్ల పండగ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, మిషన్ భగీరథ ఈ ఈ అంజన్ రావు, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి త్రాగేందుకు శుద్ధ జలం అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ అందించి త్రాగునీటి సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు 54 ఆవాసాలకు అందించిన నీటిని గత 9 సంవత్సరాల పాలనలో ఎంతో అభివృద్ధి చెంది ప్రస్తుతం 667 ఆవాసాలకు అందించడం జరుగుతుందని తెలిపారు. 9 ఉన్న ఓ. హెచ్. డి. ఆర్. లను 32 కు పెంచుకోవడం జరిగిందని, 100 కిలోమీటర్ల మేర ఉన్న గ్రిడ్ పైపులైన్లను 1 వేయి 525 కిలోమీటర్ల పెంచుకోవడం జరిగిందని, ఇంటింటికి నల్లా కనెక్షన్ అందించేందుకు 201 కిలోమీటర్లు ఉన్న పైపులైను వ్యవస్థను 2 వేల 729 కిలోమీటర్లు వ్యాపించి ఉన్న పైప్ లైన్ల ద్వారా నల్లా కనెక్షన్ అందించి త్రాగునీరు సరఫరా చేయడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని గ్రామాలలో మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందిస్తున్నామని తెలిపారు. 418 ఉన్న ఓ. హెచ్. ఆర్. ను ప్రస్తుతం 981 కు పెంచుకోవడం జరిగిందని, 8 వేల 600 ఇండ్లకు ఉన్న నల్లా కనెక్షన్లను ఇప్పుడు 1 లక్ష 80 వేల ఇండ్లకు నల్ల ద్వారా త్రాగునీరు అందిస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మిషన్ భగీరథ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రతి ఇంటికి త్రాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు త్రాగునీటి కోసం ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడేవారని, తెలంగాణ ప్రభుత్వంలో నాణ్యమైన త్రాగునీటిని ప్రతి ఇంటికి అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో మహిళల కష్టాలను తీర్చేందుకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ కార్యక్రమంలో భాగంగా శుద్ధమైన త్రాగునీరు ఏ విధంగా సరఫరా అవుతుందో ప్రతి విషయాన్ని ప్రజలకు తెలియజేసే విధంగా మంచినీళ్ళ పండగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ప్రతి ఇంటికి త్రాగునీరు అందించడంలో మిషన్ భగీరథ అధికారులు, సిబ్బంది చేసిన కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతన మెనూకి బడ్జెట్ పెంచి పెండింగ్ బిల్లులు చెల్లించాలి



మంచిర్యాల టౌన్, జూన్ 18, ప్రజాపాలన: నూతన మెనూకి బడ్జెట్ పెంచి పెండింగ్ బిల్లులు చెల్లించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ సీఐటీయు లక్షెట్టిపెట్ మండల కమిటీ సమావేశం ఆదివారం స్థానిక మండల కేంద్రంలో మండల అధ్యక్షురాలు కాంతమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ విద్య సంస్థల్లో మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. గత విద్య సంవత్సరం కు సంబంధించి కోడి గుడ్ల బిల్లులు రెండు నెలలు జీతం నేటికీ చెల్లించలేదని ప్రభుత్వం పెంచిన వేతనం సంబంధించి జివో విడుదల చేసిన నెలలు గడుస్తున్న ఆ జివోను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. వేతనం పెంచిన నుండి నేటి వరకు ఏరియర్స్ తో సహా చెల్లించాలి రోజు రోజుకి నిత్యావసర సరుకులు కూరగాయలు ధరలు పెరుగుతున్న పట్టించుకోకుండా ఇప్పుడు నూతన మెనూని అమలు చేయాలని చెప్తుంది కానీ మెనూకి తగిన బడ్జెట్ కేటాయించపోవడం చాలా దారుణం అని అన్నారు. ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుందని వెంటనే పలు సమస్యలు పరిష్కరించాలని రేపు జరిగే మండల ఎంఈఓ కార్యాలయల ముందు జరిగే ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎం డి రభియా మధు సత్తవ్వ సునీత లక్ష్మి మల్లీశ్వరి ఎల్లవ్వ దేవమ్మ ఆదిలక్ష్మి రాజేశ్వరి లలిత పోసవ్వ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలి: ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, జూన్18 (ప్రజాపాలన ప్రతినిధి): ప్రతి వర్షపు బొట్టును ఒడిసి పట్టుకొని భూమిలో ఇంకేవిధంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి సూచించారు. హబ్సిగూడ డివిజన్లోని స్ట్రీట్ నెంబర్ 8 లో ఇంకుడు గుంతను జలమండలి అధికారులతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సంతోష్ కుమార్, డీజిఎం రజనీకాంత్ రెడ్డి, మేనేజర్ రవీందర్,సత్యనారాయణ, స్వచ్ఛంద సంస్థ సభ్యులు రమాదేవి, వెంకట్, బీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గడ్డం రవికుమార్, గరిక సుధాకర్, వేముల సంతోష్ రెడ్డి, నంది కంటి శివ, మస్కా సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## సైదాపూర్ లో సీఎస్ఐ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



సైదాపూర్ జూన్ 17 ప్రజా పాలన :సైదాపూర్ / మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో శనివారం సీఎస్ఐ ఆధ్వర్యంలో కార్మికులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సైదాపూర్ సర్పంచ్ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు చందా శ్రీనివాస్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం కార్మిక శాఖ ఆధ్వర్యంలో కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా రక్త ,మూత్ర పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు మందులను అందించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 80 మంది వరకు కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు సిఎస్ఐ బాధ్యులు ఆదాం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మీ హరీష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## గోశాలను సందర్శించిన బండారి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, జూన్ 18 (ప్రజాపాలన ప్రతినిధి) :అమావాస్యను పురస్కరించుకుని ఆదివారం రామంతాపూర్ పాండురంగ స్వామి ఆలయ ప్రాంగణంలోని గోశాలను బీఎల్ఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి సందర్శించి గోవులకు గ్రాసాన్ని అందించారు. గోశాల అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోశాల అధ్యక్షుడు దీపక్, ప్రగతి నగర్ అధ్యక్షుడు బొబ్బల వెంకట్ రెడ్డి ,ట్రస్ట్ ప్రతినిధులు సంబెటి నరేష్, సూరం శంకర్, రాజు యాదవ్,జహంగీర్, చాంద్ పాషా,పవన్, చిన్నా రావు,ఆనంద్, యాకంత్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.


**NOTICE**

**FORM NO. URC-2**

**Advertisement giving notice about registration under Part I of Chapter XXI of the Act**
**[Pursuant to section 374 (b) of the Companies Act, 2013 and rule 4(1) of the Companies (Authorized to Register) Rules, 2014]**

- Notice is hereby given that in pursuance of sub section (2) of section 366 of the Companies Act, 2013, an application is proposed to be made after fifteen days hereof but before expiry of thirty days hereinafter to the Registrar at Hyderabad, Telangana that M/s. ANAKRA AGRI FARMS LLP, a LLP, may be registered under Part I of Chapter XXI of the Companies Act, 2013, as a Company limited by shares.
- The Principal objects of the Company are as follows:

a. To carry on the business of all kinds of farming, horticulture, sericulture, pisiculture, dairy, gardening and of raising, breeding, improving, developing, buying, selling, producing, preserving and dealing in all kinds of product of such business and in particular, food grains seeds pure bred and inbred game, meat cattle and other live and dead stock eggs, sausages, preserved meat, trees, plants, plants fruits, flowers and vegetable milk and milk products and to establish experimental farms and research stations anywhere in India for conducting experiments test and research for developing better qualities of seeds, food grains and agricultural products and for developing milch strain in cattle by cross breeding or otherwise and increasing egg laying capacity in poultry and also for finding other ways and means of improving other agricultural crops produce, seeds, fodder, crops and cattle feed of all kinds, sell, lease, buy, maintain agriculture farms.

b. To cultivate, grow, produce or deal in any agriculture, vegetable or fruit products, food items, vegetable oils, neebra oil, oil cakes and by products thereof and to carry on all or any of the business of farmers, dairymen, milk contractors, dairy farmers, millers, surveyors, and vendors of milk products, condensed milk and powdered milk, cream cheese, butter, poultry, fruits, vegetables, condensed milk and powdered milk, cream, cheese, butter, poultry, fruits, vegetables, cash crops and provision of all kinds, growers of and dealers, in corn, hay and straw, seeds men and nurserymen and to buy, sell, manufacture and trade in any goods usually traded in any of the above business or any other business inclusive of staple foods and medicinal preparations from milk, vegetable and animal products or any substitute for any, them associated with the farming interests.

- A copy of the draft memorandum and articles of association of the proposed company may be inspected at the office at Plot No. 98, Kavuri Hills Phase 1, Near Hotel Jubilee Ridge, Madhapur, Jubilee Hills Hyderabad Telangana 500033.
- Notice is hereby given that any person objecting to this application may communicate their objection in writing to the Registrar at Central Registration Centre (CRC), Indian Institute of Corporate Affairs (IICA), Plot No. 6, 7, 8, Sector 5, IMT Manesar, District Gurgaon (Haryana), Pincode - 122050, within twenty-one days from the date of publication of this notice, with a copy to the company at its registered office.

**Name(s) of the applicant**
**RAVI MANDAVA**
**AKSHAY MANDAVA**
**ANITA REDDY ADDULA**

**Dated this 19th day of April 2023.**



# వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా విరూపాక్ష..త్వరలో!





మెగా హీరో సాయి ధరమ్ తేజ్ ప్రధాన పాత్రలో, డైరెక్టర్ కార్తీక్ దండు దర్శకత్వం లో తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ విరూపాక్ష. ఈ చిత్రం థియేటర్ల లో విడుదల అయ్యి ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను కూడా రాబట్టింది ఈ చిత్రం. ఇప్పుడు ఈ యాక్షన్ థ్రిల్లర్ బుల్లితెర ప్రేక్షకులను అలరించడానికి సిద్ధం అవుతోంది.త్వరలో స్టార్ మా లో ఈ చిత్రం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా ప్రేక్షకుల ముందుకు రానుంది. సంయుక్త మీనన్ హీరోయిన్ గా నటించిన ఈ చిత్రానికి అజనీష్ లోక్ నాథ్ సంగీతం అందించారు. బుల్లితెర పై ఈ సినిమా ఎలాంటి రెస్పాన్స్ ను సొంతం చేసుకుంటుందో చూడాలి.

# "రంగబలి" నుండి కల కంటు ఉంటే సాంగ్ ప్రోమో రిలీజ్!

టాలీవుడ్ యంగ్ హీరో నాగ శౌర్య హీరోగా, డైరెక్టర్ పవన్ బసంసెట్టి దర్శకత్వం లో తెరకెక్కుతున్న చిత్రం రంగబలి. యుక్తి తరేజ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. మ్యూజిక్ డైరెక్టర్ పవన్ సీహెచ్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను జులై 7 వ తేదీన వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రం నుండి విడుదల అయిన ప్రచార చిత్రాలకి ప్రేక్షకుల నుండి మంచి రెస్పాన్స్ వస్తోంది. తాజాగా ఈ చిత్రం నుండి కల కంటు ఉంటే సాంగ్ కి సంబంధించిన ప్రోమో ను మేకర్స్ రిలీజ్ చేయడం జరిగింది. ఈ ప్రోమో ఫ్రెష్ గా, ఆడియెన్స్ ను ఆకట్టుకుంటుంది. ఈ ప్రోమో కు సంబందించిన పూర్తి పాట జూన్ 19 వ తేదీన సాయంత్రం 4:05 గంటలకు విడుదల కానుంది. ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.




# స్పై మూవీ రిలీజ్.. మొత్తానికి క్లారిటీ ఇచ్చిన నిఖిల్




హ్యాపీడేస్ సినిమాతో నిఖిల్ సిద్ధార్థ్ టాలీవుడ్ లోకి అడుగు పెట్టాడు. అప్పటి నుంచి పలు సినిమాలు చేస్తూ.. తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు సాధించుకున్నాడు. కేవలం తెలుగుకే పరిమితమైన నిఖిల్.. గత ఏడాది కార్తికేయ 2 తో పాన్ ఇండియా స్టార్ అయిపోయాడు. ఈ క్రమంలోనే తన కెరీర్ ని చాలా పకడ్బందీగా ప్లాన్ చేసుకుంటున్నాడు. ప్రస్తుతం నిఖిల్ స్పై అనే చిత్రాన్ని చేస్తున్నాడు.ఇక ఈ చిత్ర నిర్మాతకు హీరోకు రిలీజ్ డేట్ పై వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. స్పై మూవీ థియేటర్లలో విడుదలకు సిద్ధమైంది. కానీ హీరోగా నటించిన నిఖిల్ మాత్రం అస్సలు పట్టించుకోవట్లేదని అంతా అనుకుంటున్నారు. దానికి కారణం స్పై రిలీజ్ డేట్ ను చిత్ర నిర్మాత ఓ పోస్టర్ ద్వారా ప్రకటించారు.అయితే దీనిపై నిఖిల్ స్పందించలేదు అనుకుంటున్న తరుణంలో... తాజాగా నిఖిల్ తన ట్విట్టర్ హ్యాండిల్ నుంచి స్పై రిలీజ్ పోస్టర్ ను షేర్ చేశారు. అయితే వీరి మధ్య వివాదం సర్దుమణిగినట్లే అనుకుంటున్నారు. అంతకు ముందు ఈ సినిమా నుంచి ఓ లిరికల్ సాంగ్ రిలీజ్ అయినా షేర్ చేయని నిఖిల్... ఇప్పుడు సడెన్ గా జూన్ 29వ తేదీన రిలీజ్ కాబోతున్నట్లు తన ట్విట్టర్ నుంచి పోస్ట్ చేశాడు.అసలు విషయం ఏమిటంటే... కార్తికేయ 2 సినిమాతో పాన్ ఇండియా లెవెల్ లో గుర్తింపు తెచ్చుకున్న నిఖిల్... స్పై సినిమా రిలీజ్ జూన్ 29న చేస్తే ప్రమోషన్ కు సమయం సరిపోదని చెబుతున్నాడు. దీనితో సినిమాను వాయిదా వేయాలని నిర్మాతను కోరగా.. ఆయన చిత్ర బిజినెస్ పూర్తి అయిందని.. ఇప్పుడు వాయిదా వేస్తే నష్టాలు వస్తాయని చెబుతున్నాడు.ఇలా వివాదం జరుగుతున్న నేపథ్యంలో హీరోనే తగ్గినట్లుగా తెలుస్తోంది. ఎందుకంటే.. ఎట్టకేలకు నిఖిల్ తన ఖాతా నుంచి రిలీజ్ డేట్ పోస్టర్ ను షేర్ చేశారు. ఇక ఈ చిత్రానికి గ్యారీ బీహెచ్ దర్శకుడు. కె.రాజశేఖర్ రెడ్డి నిర్మాతగా వ్యవహరిస్తున్నాడు. స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ డెత్ మిస్టరీ ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. తెలుగు తమిళ మలయా ళ కన్నడ భాషల్లో ఈ నెల 29న చిత్రాన్ని విడుదల చేస్తున్నారు.

# ఆదిపురుష్పై అలనాటి లక్ష్మణుడు ఫైర్






ఆదిపురుష్.. ఈ చిత్రం విడుదలకు ముందు ఎంత హైప్ క్రియేట్ చేసుకుందో.. రిలీజ్ తర్వాత కూడా అదే రీతిలో హైలైట్ అవుతోంది. అయితే దీనికి కారణం సినిమా టాకో.. కలెక్షన్లో కాదు.. దీనిపై చెలరేగుతోన్న విమర్శలు అని చెప్పాలి. అంతలా ఈ మూవీపై ట్రోల్స్ వస్తున్నాయి. ముఖ్యంగా హిందూ సెంటిమెంట్ను దెబ్బ తీశారన్న కారణంతో చిత్ర యూనిట్ను ఏకిపారేస్తున్నారు.యంగ్ రెబెల్ స్టార్ ప్రభాస్ శ్రీరాముడిగా నటించిన 'ఆదిపురుష్' మూవీలో దేవుళ్లను చూపించిన తీరు వాళ్లతో పలికించిన సంభాషణలపై ప్రతి ఒక్కరూ మండిపడుతున్నారు. ఇందులో సామాన్య సినీ ప్రేక్షకుల నుంచి సీఎం స్థాయి వ్యక్తులు కూడా ఉన్నారు. అంతేకాదు ఇందులోని వివాదాస్పద సన్నివేశాలను తొలగించాలని కోరుతూ కొందరు కోర్టులను సైతం ఆశ్రయిస్తున్నారు.'ఆదిపురుష్'పై వస్తున్న విమర్శల నేపథ్యంతో తాజాగా 'రామాయణ్' సీరియల్లో లక్ష్మణుడి పాత్రను పోషించి దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రముఖ నటుడు సునీల్ లహ్రీ ఈ వివాదాలతపై స్పందించారు. ఆయన కూడా ఈ చిత్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాదు తన కోపాన్ని మొత్తం చూపిస్తూ సునీల్ లహ్రీ ఇన్స్టాగ్రామ్ ఖాతాలో సుదీర్ఘమైన పోస్టు పెట్టారు.సునీల్ లహ్రీ పెట్టిన పోస్టులో 'రామాయణంలోని కొన్ని ఘట్టాలను ఆధారంగా చేసుకునే 'ఆదిపురుష్' తెరకెక్కిస్తున్నామని చెప్పారు. మరి అలాంటి వాళు సినిమాలో ఇలాంటి సంభాషణలు ఎలా ఉపయోగించారు. ఇది చాలా సిగ్గు చేటు. శ్రీరాముడు చరిత్రను తెరకెక్కిస్తున్నామనే దృష్టి కొంచెమైనా దృష్టిలో పెట్టుకునే ఈ సినిమా రూపొందించారా' అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. సీనియర్ నటుడు సునీల్ లహ్రీ చేసిన పోస్టుకు చాలా మంది మద్దతు తెలుపుతూ 'ఆదిపురుష్' యూనిట్పై ఫైర్ అవుతున్నారు. దీంతో ఇప్పుడీ పోస్టు హాట్ టాపిక్గా మారిపోయింది. ఇక ఈ చిత్రంలో ప్రభాస్ శ్రీరాముడిగా సైఫ్ అలీ ఖాన్ రావణుడిగా కృతి సనన్ సీతగా సన్నీ సింగ్ లక్ష్మణుడిగా దేవదత్తా నాగే హనుమంతుడిగా చేశారు. ఈ సినిమాను టీ సిరీస్ బ్యానర్పై ఓం రౌత్ తెరకెక్కించారు. ఇదిలా ఉండగా.. 'ఆదిపురుష్' మూవీకి టాక్తో సంబంధం లేకుండా కలెక్షన్లు వస్తున్నాయి.

# నట విశ్వరూపం చూపించిన వడివేలు





పొలిటికల్ థ్రిల్లర్ జోనర్లో డైరెక్టర్ మారి సెల్వరాజ్ తెరకెక్కిస్తున్న చిత్రం మామన్నన్. స్టార్ కమెడియన్ వడివేలు, ఉదయనిధి స్టాలిన్ లీడ్ రోల్స్లో నటిస్తున్నారు. నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తి సురేశ్ ఫీ మేల్ లీడ్ రోల్ లో నటిస్తోంది. జూన్ 29న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ లో బిజీగా ఉంది చిత్ర టీం. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్ రిలీజ్ అయి ఆకట్టుకుంటుంది.ట్రైలర్ చూస్తుంటే... మామన్నన్ సినిమా పవర్ ఫుల్ పొలిటికల్ డ్రామా అని తెలుస్తోంది. రెండు గ్రూపుల నేతల మధ్య రాజకీయ వైరుధ్యాన్ని ట్రైలర్ లో చూపించారు. వడివేలు ఒక గ్రూపుకు నాయకత్వం వహిస్తుండగా, ఫహద్ మరో గ్రూపుకు నాయకత్వం వహిస్తున్నాడు. వడివేలు అణగారిన వర్గాల నాయకుడి పాత్రను పోషిస్తుండగా... ఫహద్ అగ్రవర్ణ నాయకుడి పాత్రను పోషించాడు. ఉదయనిధి వడివేలుకు ప్రాడిజీగా నటించారు.ఈ రెండు వర్గాల మధ్య రాజకీయ గందరగోళం సినిమాకు ప్రధానాంశం అని చెప్పవచ్చు. ట్రైలర్ లో బలమైన డైలాగ్లు, వర్గ వివక్షకు సంబంధించిన ముఖ్యమైన సీన్స్... దానికి తగ్గట్లు ఏఆర్ రెహమాన్ ఇచ్చిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఆకట్టుకుంటుంది. కామెడీ లెజెండ్ వడివేలు ఇంత సీరియస్ పాత్రలో కనిపించడం కొత్తగా ఉంది.ధనుష్ తో కర్ణన్ లాంటి సినిమా చేసి హిట్ కొట్టిన మారీ సెల్వరాజ్... వడివేలుని కొత్తగా చూపించడంలో సక్సస్ అయ్యాడు. ఫాహద్ కూడా సూపర్బ్ స్క్రీన్ ప్రెజెన్స్ తో ఇంప్రెస్ చేసాడు.మొత్తం మీద డైరక్టర్ మారి సెల్వరాజ్ మరో బలమైన సబ్జెక్టుతో.. వస్తున్నట్లు తెలుస్తోంది.మామన్నన్ చిత్రంలో మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని రెడ్ జియాంట్ మూవీస్పై ఎం షెంగ బాగ్ మూర్తి, ఆర్ అర్జున్ దురై నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమా హిట్ అని అంతా అనుకుంటున్నారు. ఈ సినిమానే ఉదయనిధికి లాస్ట్ సినిమాగా ఇప్పటికే ప్రకటించాడు. ఇక మామన్నన్ జూన్ 29న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# పూర్తి స్థాయి రాజకీయాల్లోకి దళపతి విజయ్.?

కోలీవుడ్ సినిమా దగ్గర భారీ క్రేజ్ ఉన్నటువంటి స్టార్ హీరోస్ లో ఇళయ దళపతి విజయ్ కూడా ఒకరు. మరి ఇప్పుడు తాను భారీ చిత్రం "లియో" చేస్తున్న సంగతి తెలిసిందే. అలాగే ఈ సినిమా తర్వాత విజయ్ దర్శకుడు వెంకట్ ప్రభు తో అయితే ఇంకో సినిమా చేస్తున్నట్టుగా కూడా అనౌన్స్ చేసారు, మరి ఊహించని విధంగా అయితే ఇప్పుడు విజయ్ తన కెరీర్ లో లాస్ట్ సినిమాకి చేరుకున్నారని టాక్ వైరల్ గా మారింది.మరి విజయ్ హీరోగా వెంకట్ ప్రభు తో సినిమా లాస్ట్ ది కాగా ఈ సినిమా తర్వాత అయితే రాజకీయాల్లో ఎంట్రీ ఇచ్చేందుకు విజయ్ సిద్ధం అవుతున్నాడని తెలుస్తుంది. దీనితో విజయ్ రాజకీయ రంగ ప్రవేశం అయితే త్వరలోనే ఉంటుంది అని చెప్పాలి. మరి తన ఎంట్రీ తో అయితే తమిళ నాడులో ఎలాంటి మార్పులు చోటు చేసుకుంటాయి చూడాలి. లేటెస్ట్ గానే పాలిటిక్స్ పరంగా విజయ్ చేసిన పలు కామెంట్స్ కూడా ఇప్పుడు వైరల్ గా మారాయి.






Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989